తెలుగు దినపత్రిక https://aksharagalam.com

# అక్షరగళం

ప్రతి అక్షరం ప్రజల కోసం

Published From: Medchal-Malkajgiri | సంపుటి: 5 సంచిక: 90 పేజీలు : 08 | మంగళవారం 24-3- 2026 వెల: 3 రూ/.


## మీరు చేసిన అప్పలకు వడ్డీలు కట్టలేకపోతున్నాం

**- రాష్ట్రాన్ని అప్పల ఊబిలోకి నెట్టిన ఘనత మీదే**

**- బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి సీతక్క**




**హైదరాబాద్ :** తెలంగాణ అసెంబ్లీలో బ్జడెట్ చర్చలు వాడివేడిగా సాగుతున్నాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు చేసిన విమర్శలపై మంత్రి సీతక్క తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని, ఇప్పుడు ఆ అప్పులకు వడ్డీలు కట్టడానికే ప్రభుత్వ ఖజానా సరిపోతోందని ఆమె ధ్వజమెత్తారు. పాండవులు సంపాదించింది కౌరవుల తద్దినానికే సరిపోయినట్లు.. మీరు చేసిన అప్పులకు వడ్డీలు కట్టడమే మాకు సరిపోతోందని అంటూ ఆమె ఎద్దేవా చేశారు. హరీష్ రావు తన నియోజకవర్గంలోనే రైతులకు అప్పులు ఉన్నాయని చెబుతున్నారని, మరి ఫైనాన్స్ మినిస్టర్‌గా ఉండి కూడా పదేళ్లలో ఎందుకు రుణమాఫీ చేయలేకపోయారని సీతక్క ప్రశ్నించారు.ఏకకాలంలో లక్ష

2లో..

## విద్యుత్‌శాఖలో పనిచేస్తూ ప్రమాదవశాత్తు మరణం

**- రెడు కుటుంబాలకు కోటి చొప్పన చెక్కులు అందచేత**



**హైదరాబాద్,:** విద్యుత్ శాఖలో పనిచేస్తూ విధి నిర్వహణలో మరణించిన వారి కుటుంబాలకు రూ.1 కోటి చొప్పున ప్రమాద బీమా చెక్కులు అందజేసిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అందేశారు. మృతిచెందిన వారి కుటుంబాలను

2లో..

## రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ వ్యవహారం

**- ఆర్థిక కార్యదర్శిపై హైకోర్టు ఆగ్రహం**

**- తక్షణం కోర్టు ముందుకు రావాలని ఆదేశం**



**హైదరాబాద్:** రిటైర్డ్ ఉద్యోగులకు వెంటనే బెనిఫిట్స్ చెల్లించాలని కోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ, ఏడాదిగా బెనిఫిట్స్ ఇవ్వకపోవడంతో ఆర్థిక కార్యదర్శి పై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈరోజు అర్ధరాత్రి వరకైనా కోర్టులోనే ఉంటాము.. .

2లో..

## మల్టీలెవల్ మార్కెటింగ్ పేరిట ఘరానా మోసం

**- క్యూనెట్ సంస్థ వ్యవహారాలపై సిపి సజ్జన్నార్**



**హైదరాబాద్ :** క్యూనెట్ సంస్థ మల్టీలెవల్ మార్కెటింగ్ పేరిట ఘరానా మోసం చేస్తోందని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీపీ వీసీ సజ్జనార్ వ్యాఖ్యానించారు. దేశవ్యాప్తంగా మోసాలు చేస్తున్న క్యూనెట్ సంస్థపై దాడులు చేసి 32 మంది నిందితులను సీసీఎస్ పోలీసులు అరెస్ట్ చేశారని పేర్కొన్నారు. సోమవారం క్యూనెట్ కేసుకు సంబంధించి బషీర్‌బాగ్ సీసీఎస్‌లో సజ్జనార్ మీడియాతో మాట్లాడుతూ.. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడించారు. 1998 నుంచి క్యూనెట్

2లో..

## భారత్‌కు భారీ ఊరట

**- హర్మూజ్ జలసంధిని దాటిన ఎల్‌పీజీ నౌకలు**



**న్యూఢిల్లీ** పశ్చిమాసియాలో యుద్ధం తీవ్రస్థాయికి చేరినప్పటికీ భారత్‌కు ఇంధన సరఫరా విషయంలో పెద్ద ఊరట లభించింది. సుమారు 92,700 మెట్రిక్ టన్నుల వంటగ్యాస్‌తో వస్తున్న రెండు భారీ భారతీయ నౌకలు 'పైన్ గ్యాస్', 'జగ్ వసంత్' హర్మూజ్ జలసంధిని సురక్షితంగా దాటాయి. ఈ నౌకలు ప్రస్తుతం గుజరాత్‌లోని ముంద్రా, కాండ్లా రేవుల వైపు ప్రయాణిస్తున్నాయి. భారత్‌తో ఉన్న బలమైన దౌత్య సంబంధాల కారణంగా ఇరాన్ ఈ నౌకలకు ప్రత్యేక అనుమతి ఇవ్వడం విశేషం. ఇరాన్ నౌకాదళం ఈ నౌకలకు మార్గనిర్దేశం చేసి భద్రత కల్పించింది. యుద్ధ వాతావరణం నెలకొన్న గల్ఫ్ ప్రాంతంలో భారత

2లో..

# హైదరాబాద్ అభివృద్ధికి అందరూ సహకరించాలి

**- మూసీ ప్రక్షాళనతోనే కాలుష్య నివారణ సాధ్యం**

**- నగరంలోని పరిశ్రమలు ఓఆర్ఆర్ అవతలకు తరలింపు**

**- రూ.24 వేల కోట్లతో 74 కిలోమీటర్ల మేరకు మెట్రో విస్తరణ**

**- ఎలివేటెడ్ కారిడార్లతో అద్భుత నగరంగా హైదరాబాద్**

**- గుడ్ గవర్నెన్స్ కాదు... మాది స్మార్ట్ గవర్నెన్స్**

**- శాసనమండలిలో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి**



**హైదరాబాద్:** ఎలివేటెడ్ కారిడార్లతో హైదరాబాద్ అద్భుత నగరంగా మారుతుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించి ట్రాఫిక్ రద్దీ తగ్గేలా చూస్తున్నామని చెప్పారు. శాసన మండలిలో ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రూపురేఖలు మార్చేందుకే క్యూర్, ప్యూర్, రేర్ మోడల్ తీసుకొస్తున్నామని వ్యాఖ్యానించారు. కాలుష్యకారక పరిశ్రమలను ఓ ఆర్ ఆర్ బయటకు తరలిస్తామని తెలిపారు. నగరంలో ఉన్న పరిశ్రమలను సిటీ బయటకు తరలిస్తే.. ఆ భూములను మల్టీజోన్స్‌గా వినియోగించుకోవచ్చని వివరించారు. మెట్రో విస్తరణకు ఎల్ అండ్ టీ ఎందుకు సహకరించ లేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం సూచన మేరకే మెట్రోను స్వాధీనం చేసుకున్నామని అన్నారు. రూ.15 వేల కోట్లతో మెట్రోను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. ఏ రాష్ట్రంలోనైనా ఎయిర్‌పోర్టులకు మెట్రో కనెక్టివిటీ ఉంటుందని.. కానీ తెలంగాణలో అలాంటి పరిస్థితి లేదని తెలిపారు. జూన్, జులైలోపు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. పంజాగుట్ట, హైటెక్‌సిటీ, జూబ్లీహిల్స్‌లో ఎలివేటెడ్ కారిడార్లు ఉన్నాయని

2లో..

## పశ్చిమాసియా సంక్షోభం భారత్‌కు ఊహించని సవాళ్లు

**- లోక్ సభలో ప్రధాని మోదీ ప్రసంగం**




**న్యూఢిల్లీ** పశ్చిమాసియాలో కొనసాగుతున్న సంక్షోభం కారణంగా భారత్ ఊహించని సవాళ్లను ఎదుర్కొంటోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోమవారం లోక్‌సభలో వెల్లడించారు. ఈ యుద్ధం గల్ఫ్ దేశాల్లోని భారతీయులపై, దేశ వాణిజ్యంపై, ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గత మూడు వారాలుగా కొనసాగుతున్న ఈ సంక్షోభంపై విదేశాంగ మంత్రి జైశంకర్, కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పురి ఇప్పటికే సభకు వివరించారని గుర్తుచేశారు. ఈ సంక్షోభానికి త్వరగా పరిష్కారం కనుగొనాలని ప్రపంచ దేశాలన్నీ కోరుకుంటున్నాయని తెలిపారు. భారత్‌కు అవసరమైన ముడిచమురు, గ్యాస్, ఎరువులు వంటివి పెద్ద మొత్తంలో హర్మూజ్ జలసంధి నుంచే వస్తాయని ప్రధాని మోదీ గుర్తుచేశారు. యుద్ధం కారణంగా ఈ మార్గంలో నౌకల రాకపోకలు సవాలుగా మారాయని అన్నారు. "అయినప్పటికీ, పెట్రోల్, డీజిల్, గ్యాస్ సరఫరాపై తీవ్ర ప్రభావం పడకుండా మా ప్రభుత్వం ప్రయత్నాలు చేసింది" అని ఆయన వివరించారు. దేశం తన ఎల్పీజీ అవసరాల్లో 60 శాతం దిగుమతి చేసుకుంటున్నందున, సరఫరాలో అనిశ్చితిని దృష్టిలో ఉంచుకుని దేశీయ వినియోగదారులకే తొలి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. అదే సమయంలో దేశీయంగా ఎల్పీజీ ఉత్పత్తిని కూడా పెంచుతున్నట్లు చెప్పారు. గత 11 ఏళ్లలో ఇంధన భద్రత కోసం తమ ప్రభుత్వం తీసుకున్న వ్యూహాత్మక చర్యలను ప్రధాని మోదీ వివరించారు. గతంలో కేవలం 27 దేశాల నుంచి ముడి చమురు, ఎల్ఎన్‌జీ, ఎల్పీజీ వంటివి దిగుమతి చేసుకోగా, నేడు 41 దేశాల నుంచి దిగుమతి చేసుకునే స్థాయికి చేరామని తెలిపారు. సంక్షోభ సమయాల కోసం ముడి చమురు నిల్వలకు ప్రాధాన్యత ఇచ్చామని, ప్రస్తుతం దేశంలో 53 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలు ఉన్నాయని వెల్లడించారు. దీనిని 64 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా పెంచేందుకు పనులు జరుగుతున్నాయని చెప్పారు. ఇవి కాకుండా ఆయిల్ కంపెనీల వద్ద ఉండే నిల్వలు అదనమని అన్నారు. చమురు, గ్యాస్ సరఫరాలు నిరంతరాయంగా కొనసాగేలా వివిధ దేశాలతో ప్రభుత్వం నిరంతరం సంప్రదింపులు జరుపుతోందని, గల్ఫ్, ఇతర సముద్ర మార్గాలను నిశితంగా గమనిస్తున్నామని మోదీ పేర్కొన్నారు. పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయని ప్రధాని మోదీ అన్నారు. ఈ సంక్షోభం భారత్‌కు ఆర్థిక, జాతీయ భద్రత,

2లో..

## ఇరాన్‌తో యుద్ధాన్ని తాత్కాలికంగా ఆపేస్తున్నాం

**- డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన**



**న్యూయార్క్** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియా వేదికగా చేసిన ఒక సంచలన ప్రకటన పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలను తాత్కాలికంగా తొలగించింది. ఇరాన్‌తో నెలకొన్న శత్రుత్వానికి పూర్తిస్థాయిలో ముగింపు పలికే దిశగా గత రెండు రోజులుగా

2లో..

## రైలు ప్రమాదాలకు 'కవచ్' అడ్డుకట్ట

**- కీలక మార్గంలో సేవలు ప్రారంభం**

2లో..



## రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసింది నేనే

**- మాజీ మంత్రి మల్లారెడ్డి**



హైదరాబాద్ మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి తనదైన శైలిలో మరోసారి సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. పాలిటిక్స్ నుంచి సినిమాల వరకు మల్లారెడ్డి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డితో తనకున్న అనుబంధంపై మల్లారెడ్డి చేసిన కామెంట్స్ రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. అసెంబ్లీ వద్ద మీడియా చిట్‌చాట్‌లో మాజీ మంత్రి మల్లారెడ్డి ఈ సంచలన వ్యాఖ్యలు చేయడం

2లో..

## ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టేలా ఎలివేటెడ్ కారిడార్లు, మెట్రో విస్తరణ

**- సీఎం రేవంత్ రెడ్డి భారీ రోడ్డు మ్యాప్**



**హైదరాబాద్** హైదరాబాద్ శరవేగంగా విస్తరిస్తోంది. పెరిగిన జనాభా, ఆదాయ మార్గాల మెరుగుదలతో ప్రతి ఇంట్లో కార్ల సంఖ్య పెరగడం నగరంలో ట్రాఫిక్ సమస్యను జటిలం చేస్తోంది. ఈ పరిస్థితుల్లో హైదరాబాద్‌ను ఒక అద్భుతమైన నగరంగా తీర్చిదిద్దేందుకు, ట్రాఫిక్ రద్దీని శాశ్వతంగా పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఒక బృహత్తరమైన వ్యూహాన్ని ప్రకటించింది. కేవలం రోడ్ల విస్తరణకే కాకుండా ఎలివేటెడ్ కారిడార్లు, మెట్రో రెండో దశ విస్తరణ, మూసీ సుందరీకరణ వంటి ప్రణాళికలతో

2లో..

## ఎన్నికల అజెండా విస్మరించిన కాంగ్రెస్

**- రైతుబంధును 15 వేలు అని,12వేలకు కుదింపు**

**- బడ్జెట్‌లో పెట్టినవి కూడా అమలు చేయరా?**



**హైదరాబాద్,:** గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క సీజన్ కూడా ఎగ్గొట్టకుండా రైతుబంధు ఇచ్చిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఎకరానికి రూ.15వేలు ఇస్తామని ఈ ప్రభుత్వం ఎన్నికల అజెండాలో, తొలి బడ్జెట్‌లో ప్రకటించి, తర్వాత దానిని రూ.12 వేలకు తగ్గించారని అన్నారు. మూడో పంటకు రైతుబంధు ఇవ్వాలని అడిగిన రేవంత్‌రెడ్డి ఇప్పుడు ఒక సీజన్‌కే ఇస్తున్నారని అన్నారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా హరీశ్‌రావు శాసనసభలో మాట్లాడారు. ఒక సీజన్ రైతు భరోసా ఎగ్గొట్టి రుణమాఫీ చేశామని గొప్పలు చెప్పుకున్నారని

2లో..

## సకాలంలో ఉద్యోగులకు జీతాల చెల్లింపు

**- పెండింగ్ బిల్లులు కూడా త్వరలోనే చెల్లిస్తాం**

**- బిఆర్ఎస్ వదిలిన మూడు డిఎలు కూడా చెల్లిస్తాం**

**- బకాయిలు చెల్లించలేక పదవీ విరమణ పెంచారు**

**- ఉద్యోగుల సమస్యలపై అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



**హైదరాబాద్ :** ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని,బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 15వ తేదీ తర్వాతే ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు చెల్లించేవారు.. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తేదీనే వేతనాలు చెల్లిస్తున్నాం అని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క అన్నారు. బిఆర్ఎస్ నేతలు పెండింగ్ లో పెట్టి వెళ్లిన మూడు డి ఏ ల ను మా ప్రభుత్వం చెల్లించిందని అసెంబ్లీలో చెప్పారు. రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల భారం తప్పించుకునేందుకు గత ప్రభుత్వం ఉద్యోగుల పదవీ విరమణ వయసును మూడు సంవత్సరాలకు పెంచిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల పదవి విరమణ వయస్సును 58 సంవత్సరాల నుంచి 61 సంవత్సరాలకు పెంచింది. నాలుగవ తరగతి ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 సంవత్సరాల

2లో..

# సత్యనారాయణ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్
# నూతన కార్యవర్గం ఎన్నిక





**నాగారం,మార్చి 23, (అక్షర గళం) :** కాలనీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సమిష్టిగా పరిష్కరించేందుకు సంక్షేమ సంఘాలు చురుకుగా పని చేయాలని నాగారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కౌకుట్ల అనంత్ రెడ్డి అన్నారు.ఆదివారం ఘట్కేసర్ సర్కిల్ నాగారం డివిజన్ పరిధిలోని సత్యనారాయణ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, రిజిస్ట్రేషన్ నెం : 1389/2014, (2026 - 28) సంవత్సర కాలానికి రిటైడ్ టీచర్ జి.మధు సుధన్ రెడ్డి,ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ కౌకుట్ల అనంత్ రెడ్డి మాట్లాడుతూ...ప్రజల భాగస్వామ్యంతోనే కాలనీ అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు.నూతన కార్యవర్గంలోఅధ్యక్షుడు గా గుండ రంగారెడ్డి,ప్రధాన కార్యదర్శిగా కాకర్ల నాగరాజు,కోశాధికారి గాఎండీ. గౌస్ మియా,ఉపాధ్యక్షులు గా వెంకటేశ్వర్లు,పుండరీకం నవీన్ రెడ్డి ,సంయుక్త కార్యదర్శులు గా... అలివేణి,విశ్వనాథ్,రవికాంత్,సంయుక్త కార్యదర్శిలు గా ... హంస,సాయికుమార్ గౌడ్, కావేరి,కార్య నిర్వాహక సభ్యులు చిరంజీవి, ఉపేందర్ రెడ్డి,మానస,గౌరవ అధ్యక్షులుగా బి. రేడ్యా నాయక్ బాధ్యతలు స్వీకరించారు.ముఖ్య సలహాదారులు ఎల్లయ్యా,మధుసూదన్ రెడ్డి,సివిల్ టెక్ మధు,లక్కీ శ్రీనివాస్ రెడ్డి,రామకృష్ణ నాయక్,ప్రమాణ స్వీకార కార్యక్రమం లో కాలనీ పెద్దలు, కాలనీ సేయోభిలాషులు,టీడీపీ నాయకులు జంగా రెడ్డి,పి.శ్రీనివాస్ రెడ్డి,ఎల్లయ్య,సురేందర్ రెడ్డి,బీజేపీ నాయకులు భిక్షపతి,శ్రీనివాస్ నగర్ కాలనీ అధ్యక్షులు ,ఎస్ ఎన్ సి కాలనీ మాజీ అధ్యక్షులు,కాలనీ మహిళలు,కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైలు ప్రమాదాలకు 'కవచ్' అడ్డుకట్ట

న్యూఢిల్లీ రైలు ప్రయాణాన్ని మరింత సురక్షితంగా, వేగవంతంగా మార్చే దిశగా భారతీయ రైల్వే కీలక ముందడుగు వేసింది. దేశంలోనే అత్యంత రద్దీగా ఉండే ఢిల్లీ–హౌరా కారిడార్‌లోని ప్రయాగ్‌రాజ్–కాన్పూర్ సెక్షన్‌లో స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన 'కవచ్' ఆటోమేటిక్ రైలు భద్రతా వ్యవస్థను సోమవారం విజయవంతంగా ప్రారంభించినట్లు రైల్వే మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ప్రయాగ్‌రాజ్, కాన్పూర్ మధ్య సుమారు 190 కిలోమీటర్ల మార్గంలో ఈ వ్యవస్థను యాక్టివేట్ చేశారు. రైలు నంబర్ 14163 ద్వారా ఈ వ్యవస్థను అమలులోకి తీసుకురాగా, జనరల్ మేనేజర్ స్వయంగా సుబేదార్‌గంజ్ నుంచి మనౌరీ స్టేషన్ వరకు ఫుట్‌ప్లేట్ తనిఖీ నిర్వహించి పనితీరును సమీక్షించారు. డివిజనల్, హెడ్ క్వార్టర్స్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.'మేక్ ఇన్ ఇండియా'లో భాగంగా పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన 'కవచ్' వ్యవస్థ, మానవ తప్పిదాల వల్ల జరిగే ప్రమాదాలను నివారించడానికి రూపొందించబడింది. లోకో పైలట్ పొరపాటున రెడ్ సిగ్నల్ దాటినా, ఈ వ్యవస్థ ఆటోమేటిక్‌గా బ్రేకులు వేసి రైలును నిలిపివేస్తుంది. రైలు వేగాన్ని, సిగ్నళ్లను నిరంతరం పర్యవేక్షిస్తూ భద్రతను నిర్ధారిస్తుంది. ఈ వ్యవస్థతో గంటకు 160 కిలోమీటర్ల వేగంతో రైళ్లను నడపడం సాధ్యమవుతుంది. తొలి దశలో చౌరీ చౌరా ఎక్స్‌ప్రెస్‌తో సహా 8 జతల రైళ్లకు ఈ సేవలను అందిస్తారు. రాబోయే నెలల్లో వందే భారత్ సర్వీసులతో పాటు మరిన్ని రైళ్లకు దీన్ని విస్తరించనున్నారు.

## రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసింది నేనే

గమనార్హం. రెడ్డి సంఘం మీటింగ్‌లో ఆనాడు తాను చేసిన వ్యాఖ్యలను మల్లారెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. రెడ్డి సామాజికవర్గంలో ప్రస్తుతం రేవంత్ రెడ్డి తప్ప మరో పవర్‌ఫుల్ నాయకుడు లేడని ఆనాడే తాను చెప్పానని ఆయన వెల్లడించారు. "రెడ్డి సంఘం మీటింగ్‌లో నేను స్పష్టంగా చెప్పాను, మన సామాజిక వర్గంలో రేవంత్ రెడ్డి అత్యంత శక్తివంతమైన నేత అని. ఆయనే ముఖ్యమంత్రి కావాలని కోరుకున్నాను, చివరకు అది నిజమైంది. ఒక రకంగా రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసింది నేనే" అని మల్లారెడ్డి వ్యాఖ్యానించారు. రాజకీయంగా విమర్శలు ఉన్నప్పటికీ రేవంత్ రెడ్డితో తనకున్న వ్యక్తిగత అనుబంధం గురించి మల్లారెడ్డి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. "ఎవరు అవునన్నా కాదన్నా నేను, రేవంత్ రెడ్డి అన్నదమ్ములమే. మా మధ్య మంచి సాన్నిహిత్యం ఉంది. రాజకీయాలు వేరు, బంధాలు వేరు" అని ఆయన స్పష్టం చేశారు. గతంలో రేవంత్ రెడ్డి మల్లారెడ్డి కాలేజీలపై జరిగిన దాడులు, భూ వివాదాల నేపథ్యంలో వీరిద్దరి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి ఉండేది. కానీ ఇప్పుడు మల్లారెడ్డి రేవంత్‌ను తన సోదరుడిగా పేర్కొనడం చర్చనీయాంశమైంది. రాజకీయాలతో పాటు సినీ రంగంపై కూడా మల్లారెడ్డి తన మనసులోని మాటను బయటపెట్టారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా, హరీష్ శంకర్ దర్శకత్వంలో విడుదలైన ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలో తనకు విలన్ పాత్ర ఆఫర్ వచ్చిందని మల్లారెడ్డి వెల్లడించారు. " ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలో విలన్ క్యారెక్టర్ నాదే, దర్శకుడు హరీష్ శంకర్ అడిగితే నేను నో చెప్పాను, సినిమాల్లో ముఖ్యమంత్రి పాత్ర చేయాలని ఉంది" అని మల్లారెడ్డి తెలిపారు.

## సకాలంలో ఉద్యోగులకు జీతాల చెల్లింపు

నుంచి 65 సంవత్సరాలకు పెంచింది. ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంచడంతో 17వేల మంది ఉద్యోగుల పదవీ విరమణ ప్రయోజనాల భారం ప్రజా ప్రభుత్వం పైపడిందని అన్నారు. ఇప్పటికే ఉద్యోగుల మెడికల్ బిల్లులను మొత్తం క్లియర్ చేశాం. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి గత ప్రభుత్వం 40, 150 కోట్లు బకాయిలు పెట్టారు. ఈ విషయంపై సభలో శ్వేత పత్రం విడుదల చేసాం. ఆ బకాయిల్లో ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్లుల మొత్తం 4,575 కోట్లు ఉన్నాయని వివరించారు.మా ప్రభుత్వం వచ్చాక ఉద్యోగుల పెండింగ్ బిల్లులు క్లియర్ చేసేందుకు ప్రతినెల 700 కోట్లు క్రమం తప్పకుండా చెల్లిస్తున్నాం. రాబోయే రోజుల్లో బకాయిలు త్వరితగతిన క్లియర్ చేసేందుకు ప్రతినెలా చెల్లించి 700 కోట్లను 1000 కోట్లకు పెంచాలని విధానపరమైన నిర్ణయం తీసుకునే ఆలోచన ఈ ప్రభుత్వం చేస్తుందని భట్టి అన్నారు. తాము ప్రతి సమస్యనూ మానవీయ కోణంలోనే చూస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఉద్యోగులకు ఇవ్వాల్సిన మూడు డీఏ బకాయిలను గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని చెప్పారు. అవన్నీ త్వరలోనే చెల్లిస్తామని చెప్పారు. శాసనసభలో ఆయన మాట్లాడారు. పదవీ విరమణ ప్రయోజనాలను గత ప్రభుత్వం చెల్లించలేదు. రిటైర్‌మెంట్ ప్రయోజనాలు చెల్లించలేకే పదవీ విరమణ వయసు పెంచారు. దీంతో మా ప్రభుత్వంపై అదనపు భారం పడింది. గత ప్రభుత్వం రూ.40,154 కోట్ల బిల్లులు పెండింగ్‌లో పెట్టింది. ఉద్యోగులకు కూడా రూ.4,571 కోట్లు బకాయిలు పెట్టింది. సాధ్యమైనంత త్వరగా ఉద్యోగులకు బకాయిలు చెల్లిస్తాం. మానవీయ కోణం ఉంది కాబట్టే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నాం. ఉద్యోగులకు నగదు రహిత ఆరోగ్య కార్డులు ఇస్తున్నాం అని చెప్పారు.

## ఎన్నికల అజెండా విస్మరించిన కాంగ్రెస్

ఎద్దేవా చేశారు. ' మొదటి బ్జడెట్‌లో పెట్టినట్లు ఎకరాకు రూ.15వేలు చొప్పున రైతు భరోసా ఇవ్వాలి. బ్జడెట్‌లో పెట్టినవి కూడా అమలు చేయకపోవడం సిగ్గుచేటు. ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే రైతుభరోసా, పంటల బోనస్ ఇస్తున్నారు. రెండు బడ్జెట్లలో పెట్టిన పంటల బీమా ఈ బ్జడెట్‌లో మాయమైంది. రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని, రెండు బ్జడెట్‌లలో పెట్టారు. ఒక్కసారి కూడా ఇవ్వలేదు. జాబ్ క్యాలెండర్ త్వరలోనే ప్రారంభిస్తామని గత బ్జడెట్‌లో చెప్పారు. ఈసారి ఆ ప్రస్తావనే లేదని హరీశ్‌రావు అన్నారు. ఈ మేరకు అసెంబ్లీ వేదికగా కాంగ్రెస్ సర్కారుపై నిప్పులు చెరిగారు. బ్జడెట్‌పై చర్చలో భాగంగా అసెంబ్లీలో మాట్లాడిన ఆయన.. ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో లోపాలను ఆయన ఎండగొట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక్క సీజన్ కూడా ఎగ్గొట్టకుండా రైతుబంధు ఇచ్చామని మాజీ మంత్రి హరీశ్‌రావు చెప్పారు. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే మూడు సీజన్‌లలో రైతు భరోసాను ఎగ్గింటిందని అన్నారు. కాంగ్రెస్ నేతలు ఎన్నికల ప్రచారం సందర్భంగా తాము అధికారంలోకి వస్తే ఎకరానికి రూ.15 వేలు రైతుబంధు ఇస్తామని హామీ ఇచ్చారని, ఈ మేరకు ఎన్నికల అజెండాలో కూడా పెట్టారని హరీష్‌రావు గుర్తుచేశారు. తొలి బ్జడెట్‌లో ప్రకటించి, ఆ తర్వాత దాన్ని రూ.12 వేలకు తగ్గించారని మండిపడ్డారు. మా ప్రభుత్వాన్ని మూడో పంటకు కూడా రైతుబంధు ఇవ్వాలని డిమాండ్ చేసిన రేవంత్‌రెడ్డి.. ఇప్పుడు ఒక ఒక పంటకే ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. ఏటా ఒక సీజన్‌కే రైతు భరోసా ఇస్తూ.. రుణామాఫీ చేశామని గొప్పలు చెప్పుకున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.'మొదటి బ్జడెట్‌లో పెట్టినట్లుగా ఎకరాకు రూ.15 వేల చొప్పున రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. బ్జడెట్‌లో పెట్టినవి కూడా అమలు చేయకపోవడం సిగ్గుచేటు అని వ్యాఖ్యానించారు. ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే రైతుభరోసా, పంటల బోనస్ ఇస్తున్నారని విమర్శించారు.

## హైదరాబాద్ అభివృద్ధికి అందరూ సహకరించాలి

సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రూ.24 వేల కోట్లతో 74 కిలోమీటర్ల మేరకు మెట్రోను విస్తరిస్తామని తెలిపారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా బేగంపేట ఎయిర్‌పోర్టు మధ్య నుంచి అండర్‌పాస్ నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. సిగ్నల్స్ దగ్గర వాహనాలు ఆగకుండా వెళ్లాలనేదే తమ ఆలోచన అని చెప్పుకొచ్చారు. ఫుట్‌పాత్‌ల ఆక్రమణలే కొన్ని ప్రమాదాలకు కారణమని అన్నారు. చిరు వ్యాపారులకు ఇబ్బంది ఉన్నా ఆక్రమణలు తొలగిస్తామని స్పష్టం చేశారు. ఢిల్లీ మాదిరిగా కాలుష్య నగరం కాకూడదనే హిల్ట్ పాలసీ తీసుకువచ్చామని వివరించారు. ప్రతిపక్షాల నేతలు హిల్ట్‌పాలసీపై ఆరోపణలు, అసత్య ప్రచారాలు చేయొద్దని హితవు పలికారు. అభివృద్ధికి అడ్డంకులు సృష్టించొద్దని కోరారు. నగరం నుంచి బయటకు వెళ్లేందుకే ఎలివేటెడ్ కారిడార్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మూసీ ప్రాజెక్టుతోపాటు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం జరుగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎలివేటెడ్ కారిడార్లకు ఎక్కువ భూమి కూడా అవసరం లేదని క్లారిటీ ఇచ్చారు. గతంలో మాదిరిగా నచ్చితే నజరానా.. లేకపోతే జరిమానా విధించే విధానం ఉండదని చెప్పుకొచ్చారు. గుడ్ గవర్నెన్స్ కాదని.. మాది స్మార్ట్ గవర్నెన్స్ అని వ్యాఖ్యానించారు. అనేక సంస్కరణలు తీసుకొస్తున్నామని.. ప్రతిపక్షాలు, ప్రజలు సహకరించాలని సూచించారు. ప్రతిపక్షాల నేతలు అభివృద్ధిని అడ్డుకోవాలని చూడొద్దని.. ఏవైనా సూచనలు ఉంటే ఇవ్వండి.. స్వీకరిస్తామని పేర్కొన్నారు. మూసీ ప్రక్షాళన అత్యంత అవసరమని తెలిపారు. మూసీ కాలుష్యంతో నల్గొండ జిల్లా ప్రజలు నరకం చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పండించిన పంటలు కూడా తినే పరిస్థితి లేదని అన్నారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను తమ ప్రభుత్వం తీసుకురాలేదని..కేసీఆర్ హయాంలో తీసుకొచ్చిన విధానాన్నే తాము కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. గుజరాత్‌లో సబర్మతి ప్రక్షాళనకు కాంగ్రెస్ సహకరించిందని ప్రస్తావించారు. హైదరాబాద్‌లో మూసీ ప్రక్షాళనకు రాజకీయ రంగు ఎందుకు? అని ప్రశ్నించారు. ఎవరినీ నిరాశ్రయులను చేయం.. పునరావాసం కల్పిస్తామని భరోసా కల్పించారు. ప్రతిపక్షాల నేతలు అడ్డుకోవడం తప్పించి.. ఏ సలహా ఇచ్చినా తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎవరికీ నష్టం కలిగించం.. బాధితులందరినీ ఆదుకుంటామని మాటిచ్చారు. మూసీ పరివాహకంలో ఉన్న అందరికీ మెరుగైన వసతులు కల్పిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.హైదరాబాద్‌లో వర్షం పడిందంటే కదల్లేని పరిస్థితి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ట్రాఫిక్ జామ్‌తో వాహనదారులకు ఇబ్బందులు తప్పట్లేదని తెలిపారు. హైదరాబాద్‌ను విస్తరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. దేశంలో ఐదు మెట్రో నగరాలైన హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు అత్యంత కీలకమైనవని చెప్పుకొచ్చారు. పెట్టుబడులను నగరాల నిర్మాణం, నిర్వహణ నిర్దేశిస్తాయని అన్నారు. నగరాలపైనే రాష్ట్రాల ప్రగతి ఆధారపడి ఉంటుందని తెలిపారు. ఢిల్లీలో కాలుష్యం వల్లే స్కూల్స్, ఆఫీసులకు సెలవులు ఇస్తున్నారని ప్రస్తావించారు. ముంబైలో వర్షం పడిందంటే కదల్లేని పరిస్థితి ఉందని చెప్పుకొచ్చారు. చెన్నై, బెంగళూరులోనూ ట్రాఫిక్ కష్టాలు తప్పట్లేదని అన్నారు. మానవ తప్పిదాల వల్లే అనేక కష్టాలు వస్తున్నాయని ప్రస్తావించారు. హైదరాబాద్ అంటే లేక్స్ అండ్ రాక్స్ సిటీ అని చెప్పుకొచ్చారు. ఓల్డ్ సిటీగా పిలుస్తున్న ప్రాంతం ఒకప్పుడు ఒరిజినల్ సిటీ అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆదాయ మార్గాలు మెరుగుపడటంతో ప్రతి కుటుంబంలో కార్లు పెరిగాయి. ట్రాఫిక్ రద్దీ వల్లే మెట్రో, ఎంఎంటీఎస్ విస్తరించుకున్నాం. హైదరాబాద్, పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ బాగా పెరిగింది. కాలుష్యం వెదజల్లే పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలిస్తాం. రోడ్లను అండర్‌పాస్‌లు, సర్ఫేస్, ఎలివేటెడ్ కారిడార్లుగా విభజించాం. ఎక్కడా ట్రాఫిక్ ఆగకూడదనేదే మా లక్ష్యం. మెట్రో విస్తరణకు ఎల్ అండ్ టీ ముందుకు రాలేదు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల నేపథ్యంలో రూ.15వేల కోట్లు కేటాయించి మెట్రోను స్వాధీనం చేసుకున్నాం. ఈ ప్రాజెక్టును మరో 76 కి.మీ విస్తరిస్తాం. విస్తరణకు కేంద్రం కూడా సానుకూలంగా స్పందించింది. నగర శివార్ల నుంచి వచ్చే ఉద్యోగుల సంఖ్య బాగా పెరిగింది. శామీర్‌పేట, మేడ్చల్ వైపు ఎలివేటెడ్ కారిడార్లు నిర్మిస్తాం. దీనికోసం కేంద్ర సంస్థలతో మాట్లాడి భూమి తీసుకుంటున్నాం. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌లో రోడ్ల విస్తరణకు ఇబ్బందులు ఉన్నాయి. సిగ్నల్ వద్ద వాహనాలు ఆగకుండా వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నాం. రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఫుట్‌పాత్ ఆక్రమణలు తొలగిస్తున్నాం. చిరువ్యాపారులకు ఇతర చోట్ల స్థలాలు కేటాయిస్తాం. కొన్నిచోట్ల మల్టీ లెవల్ కారు పార్కింగ్‌లు ఏర్పాటు చేస్తున్నాం. ముందు జాగ్రత్త తీసుకోకుంటే దిల్లీ వలే కాలుష్యం పెరిగిపోతుంది. ఓఆర్ఆర్ లోపల పలుచోట్ల రేడియల్ రోడ్లు వేస్తున్నాం. దూరం తగ్గించేందుకు ఎలివేటెడ్ కారిడార్లు నిర్మిస్తున్నాం. సిటీ మధ్య నుంచి అన్ని ప్రాంతాలకూ ఇవి వస్తాయి. దీంతో హైదరాబాద్ అద్భుత నగరంగా మారుతుంది. డ్రైనేజీ వ్యవస్థను మారిస్తే మూసీ సుందరీకరణ త్వరగా పూర్తవుతుంది. 30వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నాం. ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తున్నాం. క్యూర్‌లో సర్వీస్ సెక్టార్, ప్యూర్‌లో ఇండస్ట్రియల్ సెక్టార్, రేర్‌లో అగ్రికల్చరల్ సెక్టార్ రానుంది. గుజరాత్ అభివృద్ధిలో భాజపాకు కాంగ్రెస్ పూర్తి సహకారం అందించింది. అన్ని పార్టీల నేతలూ ఒక్కటై నగర అభివృద్ధికి కలిసి రావాలని కోరారు.

## పశ్చిమాసియా సంక్షోభం
## భారత్‌కు ఊహించని సవాళ్లు



మానవతా పరమైన సవాళ్లను సృష్టిస్తోందని వివరించారు. "యుద్ధంలో చిక్కుకున్న దేశాలతో, దాని ప్రభావానికి గురైన దేశాలతో భారత్‌కు విస్తృతమైన వాణిజ్య సంబంధాలు ఉన్నాయి. మనకు అవసరమైన ముడి చమురు, గ్యాస్‌లో సింహభాగం ఈ ప్రాంతం నుంచే దిగుమతి అవుతోంది. ఇతర దేశాలతో మన వాణిజ్యానికి ఈ ప్రాంతం ఒక ముఖ్యమైన మార్గం కూడా. అందువల్ల, ఈ యుద్ధం మనపై తీవ్ర ప్రభావం చూపుతోంది" అని మోదీ పేర్కొన్నారు. పశ్చిమాసియాలో సుమారు కోటి మంది భారతీయులు నివసిస్తూ, పనిచేస్తున్నారని, అలాగే వాణిజ్య నౌకల్లో పనిచేసే భారత సిబ్బంది సంఖ్య కూడా చాలా ఎక్కువని, ఈ కారణాల వల్ల భారత్ ఆందోళన సహజంగానే ఎక్కువగా ఉందని ఆయన స్పష్టం చేశారు.

## మీరు చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేకపోతున్నాం

రూపాయల రుణమాఫీ చేస్తామని చెప్పి గత ప్రభుత్వం రైతులను వంచించిందని, ఇప్పుడు ఆరు నెలల తమ పాలనపై విమర్శలు చేయడం హాస్యాస్పదమని మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమమే నిధులు, నియామకాల కోసం జరిగిందని గుర్తు చేసిన సీతక్క, బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఎంతమంది నిరుద్యోగులకు ఉద్యోగ గ్యారెంటీ ఇచ్చిందని నిలదీశారు. కేవలం నోటిఫికేషన్లు ఇస్తే సరిపోదని, తాము అధికారంలోకి రాగానే వేల సంఖ్యలో నియామక పత్రాలు అందజేసి పేద కుటుంబాల్లో వెలుగులు నింపామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు , నూతనంగా ప్రకటించిన 'ఇందిరమ్మ జీవిత బీమా' పథకాలను చూసి బీఆర్ఎస్ నాయకులు ఓర్వలేకపోతున్నారని సీతక్క విమర్శించారు. మీరు పదేళ్లలో ఎన్ని ఇళ్లు ఇచ్చారో లెక్క చెప్పండి.. మేము ఈ రెండేళ్లలో ఎన్ని ఇస్తామో చూపిస్తాం అని ఆమె సవాలు విసిరారు. హరీష్ రావు పడుతున్న బాధ అంతా అధికారం పోయిందనే తప్ప, ప్రజల మీద ప్రేమతో కాదని సీతక్క వ్యాఖ్యానించారు. సీటు మారగానే చరిత్ర మారిపోదని, పదేళ్లు అధికారంలో ఉండి ప్రజలకు చేయని పనుల గురించి ఇప్పుడు మాట్లాడటం సరికాదని హితవు పలికారు. ప్రజల కోసం తాము చేస్తున్న అభివృద్ధిని అడ్డుకోవద్దని ఆమె సూచించారు.

## విద్యుత్‌శాఖలో పనిచేస్తూ ప్రమాదవశాత్తు మరణం

ఆదుకునేందుకు ముందుకు వచ్చిన విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్కను సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 5 లక్షల నుంచి పది లక్షలకు పెంచాం. సీపెక్ సర్వే ప్రకారం తేలిన కుటుంబాలన్నింటికీ రూ. 5 లక్షల బీమా వర్తిస్తుంది కుటుంబ పెద్ద మరణించినప్పుడు ఆ కుటుంబం వీధిన పడొద్దని భావనతో కుటుంబ బీమా తీసుకొచ్చాం అని ఈ సందర్భంగా సిఎం అన్నారు.విద్యుత్, సింగరేణి కార్మికులకు రూ. కోటి పైన ప్రమాద బీమా సౌకర్యం కల్పించాం అన్నారు. విద్యుత్ శాఖలో పని చేస్తూ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఓర్సు సురేశ్, ముక్తార్ బేగ్ కుటుంబ సభ్యులకు రూ.కోటి చొప్పున చెక్కులు రేవంత్ రెడ్డి అందచేశారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల్లో మనోధైర్యం నింపేందుకే అసెంబ్లీ సమావేశాల సమయంలో చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టాం అన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ వ్యవహారం

ఆర్థిక కార్యదర్శి వ్యక్తిగతంగా కోర్టులో హాజరు కావాల్సిందేనంటూ ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ఆదేశాలను దిక్కరించిన ఆర్థిక కార్యదర్శిపై కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకోవాలని బాధితులు కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా సోమవారం వారి పిటిషన్‌కు విచారణకు వచ్చింది. ఈ పిటిషన్ విచారిస్తూ సోమవారం కోర్టులో వ్యక్తిగతంగా హాజరు కావాలని ఆర్థిక కార్యదర్శికి ఆదేశించినప్పటికీ, కోర్టుకు రాకపోవడంతో న్యాయమూర్తి అసహనం వ్యక్తం చేశారు.అసెంబ్లీ సమావేశాల కారణంగా కోర్టుకు హాజరు కాలేకపోయారని ప్రభుత్వం తరపు న్యాయవాది సమాధానమిచ్చారు. అసెంబ్లీ సమావేశాలు ఉన్నాయని ముందే తెలుసు కదా. రాలేనని ముందే చెప్తే మినహాయింపు ఇచ్చేవాళ్ళం. కానీ ఈరోజు ఎంత రాత్రయినా ఆర్థిక కార్యదర్శి కోర్టులో హాజరు కావాల్సిందేనని న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు.

## మల్టీలెవల్ మార్కెటింగ్ పేరిట ఘరానా మోసం

నిర్వాహకులు వివిధ రకాల పేర్లతో మోసాలకు పాల్పడుతున్నారని సీపీ సజ్జనార్ తెలిపారు. ప్రొడక్ట్ ముందు చూపెడుతూ వెనకాల మోసం చేసి డబ్బులు దండుకోవడమే క్యూనెట్ సంస్థ నిర్వాహకుల టా÷–గ్గ్ ÷ట్ అని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ నగరంలో 22 మంది బాధితులు తెలిపిన వివరాల మేరకు కేసులు నమోదు చేశామని అన్నారు. క్యూనెట్ కీలక ఆధారాల కోసం 30 టీమ్‌లతో ఈ కేసును ఛేదించామని తెలిపారు. సిద్దిపేటలో హరికృష్ణ అనే బాధితుడు రూ.5 లక్షలు మోసపోయారని అన్నారు. హరికృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు క్యూనెట్ సంస్థ కార్యకలాపాలపై దృష్టిసారించామని చెప్పుకొచ్చారు. క్యూనెట్ సంస్థ చెప్పేది ఒక్కటని, చేసేది ఇంకొకటంటూ బాధితుడు సూసైడ్ నోట్ రాసి చనిపోయారని అన్నారు. వెల్‌నెస్ ప్రొడక్ట్స్, బిస్కెట్స్, హెల్త్‌ఫుడ్స్ తయారీ పేరిట ప్రజల్లోకి వెళ్తూ ట్రాప్‌లోకి దించుతున్నారని సీపీ సజ్జనార్ తెలిపారు. క్యూనెట్ సంస్థలో చేరే వ్యక్తులకు ముందు ఇష్టపూర్వకంగా చేరుతున్నామని బాండ్ పేపర్లపై రాయించు కొన్న తర్వాతే ఈ సంస్థలోకి తీసుకుంటారని తెలిపారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులను టా÷–గ్గ్ ÷ట్ చేస్తూ వాళ్లకు ప్రొడక్ట్ చూపెట్టి సైడ్ ఇన్‌కమ్ పేరుతో ట్రాప్ చేస్తున్నారన్నారు. ఉద్యోగస్థులు పెట్టుబడి పెట్టడానికి డబ్బులు లేకపోతే వాళ్లే ప్రైవేట్ ÷నాన్స్ ద్వారా ఇప్పించి అధికంగా డబ్బులు వసూలు చేశారని తెలిపారు. నెలరోజులుగా క్యూనెట్ సంస్థపై దర్యాప్తు చేసి పూర్తి స్థాయిలో ఆధారాలను సేకరించి అరెస్ట్ చేశామని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఈ కేసు దర్యాప్తు కొనసాగుతోందని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు 32 మంది నిందితులను అరెస్ట్ చేశామని.. 32 మందిలో 11 మంది మహిళలు ఉన్నారని ప్రస్తావించారు. చాలామంది ఇండియన్ డైరెక్ట్ సె÷–లలెర్స్‌గా ఏర్పడి బిజినెస్ చేస్తున్నారని అన్నారు. డైరెక్ట్ ప్రొడక్ట్ సెల్లింగ్ పేరుతో మనీ స్కాంలకు పాల్పడుతున్నారని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు.

## భారత్‌కు భారీ ఊరట

ఇంధన భద్రతకు ఇది కీలక పరిణామంగా నిపుణులు భావిస్తున్నారు.మరోవైపు, దేశంలో ఇంధన ధరల విషయానికి వస్తే, అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధర బ్యారెల్‌కు 110 డాలర్లు దాటినా, కేంద్ర ప్రభుత్వం సామాన్యులపై భారం పడకుండా పెట్రోల్, డీజిల్ ధరలను స్థిరంగా ఉంచింది. అయితే, వాణిజ్య అవసరాలకు వాడే బల్క్ డీజిల్ ధరను లీటరుకు రూ.22 వరకు, ప్రీమియం పెట్రోల్ ధరను రూ.2 వరకు పెంచింది. ఈ నిర్ణయం రవాణా, తయారీ రంగాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ప్రస్తుతం దేశంలో 15 నుంచి 20 రోజులకు సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని, ప్రజలు ఆందోళనతో గ్యాస్ సిలిండర్లను ముందస్తుగా బుక్ చేసుకోవద్దని కేంద్ర పెట్రోలియం శాఖ సూచించింది. అమెరికా వంటి దేశాల నుంచి ఎల్‌పీజీ దిగుమతులను పెంచేందుకు చర్చలు జరుపుతున్నట్లు ప్రభుత్వం తెలిపింది. అయితే, యుద్ధం ఇలాగే కొనసాగితే రానున్న రోజుల్లో సాధారణ ఇంధన ధరలపైనా ప్రభావం పడొచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## ఇరాన్‌తో యుద్ధాన్ని తాత్కాలికంగా ఆపేస్తున్నాం

సాగుతున్న చర్చలు అత్యంత సానుకూల ఫలితాలను ఇచ్చాయని ఆయన వెల్లడించారు. అమెరికా, ఇరాన్ దేశాల మధ్య గత రెండు రోజులుగా జరుగుతున్న చర్చలు అత్యంత ఫలవంతంగా ఉన్నాయని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. పశ్చిమాసియాలో దశాబ్దాలుగా కొనసాగుతున్న శత్రుత్వానికి శాశ్వత పరిష్కారం కనుగొనే దిశగా ఇరు దేశాలు అడుగులు వేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ చర్చల సరళి, సానుకూల వాతావరణం ఆధారంగా, ఇరాన్ ఇంధన వనరులపై జరపాల్సిన దాడులను వాయిదా వేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.ఇరాన్‌లోని విద్యుత్ కేంద్రాలు , ఇంధన మౌలిక సదుపాయాలపై లక్ష్యంగా చేసుకున్న అన్ని రకాల సైనిక దాడులను ఐదు రోజుల పాటు నిలిపివేయాలని తాను రక్షణ శాఖను ఆదేశించినట్లు ట్రంప్ స్పష్టం చేశారు. ఈ ఐదు రోజుల గడువు ఇరు దేశాల మధ్య జరుగుతున్న చర్చల విజయవంతంపై ఆధారపడి ఉంటుందని ఆయన హెచ్చరించారు. ప్రస్తుతానికి యుద్ధ వాతావరణం నుంచి చర్చల దిశగా అడుగులు పడటం అంతర్జాతీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. వచ్చే వారం పొడవునా ఈ నిర్మాణాత్మక చర్చలు కొనసాగుతాయని, ఇరు దేశాల మధ్య ఉన్న వివాదాలను లోతుగా విశ్లేషించి ఒక తుది ఒప్పందానికి రావడమే తమ లక్ష్యమని ట్రంప్ వివరించారు. ఈ చర్చలు సఫలమైతే పశ్చిమాసియాలో శాంతి నెలకొనే అవకాశం ఉందని దౌత్యవేత్తలు భావిస్తున్నారు. ట్రంప్ తనదైన శైలిలో క్యాపిటల్ లెటర్స్‌తో చేసిన ఈ సుదీర్ఘ పోస్ట్ ఇప్పుడు ప్రపంచ మార్కెట్లను, ముఖ్యంగా చమురు ధరలను ప్రభావితం చేసేలా ఉంది. మొత్తానికి యుద్ధం అంచున ఉన్న ఇరు దేశాల మధ్య శాంతి చర్చల వార్త ఊరటనిస్తోంది. అయితే, ఈ ఐదు రోజుల గడువు ముగిసిన తర్వాత ఇరాన్ వైఖరి ఎలా ఉంటుంది. అమెరికా తన తదుపరి అడుగును ఎలా వేస్తుందనేది ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఆసక్తికరంగా మారింది. ట్రంప్ తీసుకున్న ఈ అనూహ్య నిర్ణయం వెనుక ఉన్న దౌత్యపరమైన వ్యూహాలపై ఇప్పుడు విశ్లేషణలు మొదలయ్యాయి.

## ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టేలా ఎలివేటెడ్ కారిడార్లు, మెట్రో విస్తరణ

నగర రూపురేఖలు మార్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక స్పష్టమైన రోడ్డు మ్యాప్‌ను శాసన మండలి వేదికగా వివరించారు.దహైదరాబాద్ నగర అభివృద్ధిని ప్రభుత్వం మూడు కీలక విభాగాలుగా వర్గీకరించింది. అవే క్యూర్, ప్యూర్, రేర్, 783 చదరపు కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న కోర్ అర్బన్ రీజియన్‌ను క్యూర్‌గా పరిగణిస్తున్నారు. ఇక్కడ సర్వీస్ సెక్టార్‌పై దృష్టి సారించనున్నారు. ప్యూర్ విభాగంలో ఇండస్ట్రియల్ సెక్టార్, రేర్ విభాగంలో అగ్రికల్చరల్ సెక్టార్‌ను అభివృద్ధి చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ముఖ్యంగా కాలుష్యాన్ని వెదజల్లే పరిశ్రమలను ఔటర్ రింగ్ రోడ్డు వెలుపలకి తరలించి, నగరాన్ని నివాసయోగ్యంగా మార్చాలని నిర్ణయించారు. పరిపాలనా సౌలభ్యం కోసం హైదరాబాద్, సైబరాబాద్, మేడ్చల్ కార్పొరేషన్లు, నాలుగు పోలీస్ కమిషనరేట్లను ఏర్పాటు చేసినట్టు సీఎం తెలిపారు. నగరం నడిబొడ్డు నుంచి శివార్ల వరకు వెళ్లే ప్రయాణికులకు ట్రాఫిక్ నరం నుంచి విముక్తి కలిగించడానికి నాలుగు ప్రధాన జంక్షన్ల వద్ద ఎలివేటెడ్ కారిడార్లు నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధమయ్యాయి. గౌలిగూడ జంక్షన్, చాదర్ ఘాట్ జంక్షన్, నాగోల్, అంబర్‌పేట జంక్షన్‌లో ఈ కారిడార్‌లను నిర్మిస్తారు. ఈ ప్రాజెక్టుల వల్ల భూసేకరణ భారం తక్కువగా ఉండటమే కాకుండా వాహనదారులు సిగ్నల్స్ వద్ద ఆగకుండా నేరుగా నగరం వెలుపలకి చేరుకోవచ్చు. ముఖ్యంగా మూసీ రిజువెనేషన్ ప్రాజెక్టులో భాగంగా హిమాయత్ సాగర్ జంక్షన్ నుంచి మూసీ నది వెంట గౌరవెల్లి వరకు సుమారు 43 కిలోమీటర్ల మేర ఎలివేటెడ్ కారిడార్‌ను నిర్మించనున్నారు.

### చౌదర్ పల్లి గ్రామంలో నీటి సమస్యను పరిష్కరించిన
# గ్రామ సర్పంచ్ మేరిగే భారతమ్మ



కల్వకుర్తి మార్చ్ 23 (అక్షర గళం)వేసవికాలంలో గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా చూస్తానని చౌదరిపల్లి గ్రామ సర్పంచ్ భారతం అన్నారు. సోమవారం తలకొండపల్లి మండలం చౌదర్ పల్లి గ్రామంలో వచ్చే ఎండాకాలన్నీ గుర్తించి గ్రామ సర్పంచ్ మేరిగే భారతమ్మ గోపాల్ ,ఉప సర్పంచ్ తడిసిన జ్యోతి ప్రదీప్ రెడ్డి,5వ వార్డ్, 4వ వార్డ్, 6వ వార్డ్, ని కలుపుకొని వున్నా చెరుకు చుక్కయ్య ఇంటి ముందు వున్నా బోర్ లో కొత్తగా మోటార్ దింపి వాటర్ సమస్యని పరిష్కరించారు.

ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు టి శేఖర్ గౌడ్ ,దుడ్డు మల్లమ్మ,తడిసిన చంద్రశేఖర్ రెడ్డి, కాలె మహేష్ గ్రామపంచాయతీ సెక్రెటరీ మహేందర్, గ్రామ పెద్దలు, గ్రామ మహిళలు, గ్రామ యువకులు, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొనడం జరిగింది. 6వ వార్డ్, 4వ వార్డ్, 5వ వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## CITU ఆధ్వర్యంలో ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి



**కల్వకుర్తి మార్చి 23 (అక్షర గళం)** కల్వకుర్తి పట్టణంలో నీ ఎమ్మార్వో కార్యాలయం ముందు భగత్ సింగ్ 95 వ వర్ధంతి సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం సీనియర్ నాయకులు ఏపీ మల్లయ్య మాట్లాడుతూ ఈ దేశం నుండి బ్రిటిష్ సామ్రాజ్యవాదులను తరిమి వేయటానికి భగత్ సింగ్ రాజు గురు సుఖదేవులు తమ 23 సంవత్సరాల అతి చిన్న వయసులో దేశం కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా వదిలారని అన్నారు. భగత్ సింగ్ ,సామ్రాజ్యవాదం, కులమత పీడనకు వ్యతిరేకంగా దోపిడీ వ్యవస్థను నిర్మూలించడానికి సోషలిజం తప్ప వేరే మార్గం లేదని నమ్మిన వ్యక్తి అని అన్నారు. నేడు రాజ్యాంగ పలాలు అందరికీ అందడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బి. ఆంజనేయులు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పరశురాములు కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పరశురాములు అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మాసమ్మ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు రామార్జున్ ప్రజానాట్యమండలి జిల్లా గౌరవాధ్యక్షులు జగన్ జేఏసీ తాలూకా చైర్మన్ కానుగుల జంగయ్యహమాలీ యూనియన్ రాష్ట్ర నాయకులు బాలయ్య వివిధ ప్రజా సంఘాల నాయకులు రాజు మైబు పద్మ తదితరులు పాల్గొన్నారు.

# మజ్జిగ కేంద్రం ప్రారంభం







కల్వకుర్తి మార్చి 23 (అక్షర గళం) దివంగత కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే ఎడ్మ కృష్ణారెడ్డి 79 వ జయంతిని పురస్కరించుకొని కల్వకుర్తి బస్టాండు వివరణలో సోమవారం ఆయన కుమారుడు కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యం ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఎడ్మ వేణు, కౌన్సిలర్ రాము నాయక్, మాజీ కౌన్సిలర్స్ ఎడ్మ భోజిరెడ్డి, సైదులు గౌడ్, నాయకులు వీ రెడ్డి మధు రెడ్డి, భీమయ్య, నాగేష్ గౌడ్, రామస్వామి, చందు నాయక్ మరియు కిష్టన్న అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

### అనందోత్సవాల నడుమ
# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



యాచారం, అక్షరగళం :- చిన్ననాటి స్నేహితులు.. ఒకేచోట చదువుకుని కొంత మంది ఉద్యోగాల్లో స్థిరపడగా, మరికొంత మంది వ్యాపారం, ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. యాచారం మండల పరిధిలోని కుర్మిద్ద ప్రాథమికొన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు 1993 - 2002 బ్యాచ్ 7వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం కుర్మిద్ద పాఠశాలలో జరుపుకున్నారు. ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు చెప్పిన నాటి గురువులు అంజయ్య, రాజశేఖర్, సరస్వతి, చంద్రకళ లను పూర్వ విద్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం 24 సంవత్సరాల తరవాత కలుసుకోవడంతో ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. వివిధ వృత్తులలో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలలో కలసి తిరిగి తమ అనుబంధాలను స్మరించుకున్నారు. తమ విద్య, వైవాహిక, ఉద్యోగ జీవిత విశేషాలు కుటుంబ నేపథ్యాల విషయాల గురించి ఒకరికొకరు తమపిల్లలు చదువుల గురించి వివరాలు చెప్పుకుంటూ ఎంతో ఆనందోత్సాహాలతో గడిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కల్లెపల్లి జాన్, కల్లేపల్లి రవీందర్, మహేందర్, శ్రీనివాస్, రవి, శ్రీశైలం, సురేష్ తదితరులున్నారు.



తెలుగు దినపత్రిక
https://aksharagalam.com
# అక్షరగళం
ప్రతి అక్షరం ప్రజల కోసం

# తెలంగాణ రౌండప్

## మంగళవారం - 24 మార్చి 2026 - పేజీలు

## అంబేద్కర్, పూలేల ఆశయుల సాధనే
# వారికి మనమిచ్చే ఘన నివాళులు

- వెనుకబడిన తరగతుల అందరు ఏకమై రాజ్యాధికారం కోసం పోరాడాలి - యువత అంబేద్కర్ సూచనలతో ముందుకు పోవాలి
- మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలి - సమసమాజ నిర్మాణం కోసం పోరాడాలి
- ఈసీఐఎల్ బిఎంఎస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి చింతలపూడి సుధీర్,మహిళా సహాయ కార్యదర్శిరాలు కేతావత్ శారదా భాయి











**కీసర, మార్చి 22,(అక్షర గళం) :** భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, వారు చూపిన మార్గంలో మనందరం నడవడమే వారికి మనం ఇచ్చే గొప్ప నివాళి అని ఈసీఐఎల్ బిఎంఎస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి చింతలపూడి సుధీర్,మహిళా సహాయ కార్యదర్శిరాలు కేతావత్ శారదా భాయి లు అన్నారు.ఆదివారం నాడు కీసర సర్కిల్ దమ్మాయిగూడ డివిజన్ పరిధిలోనీ రాజీవ్ గృహకల్ప కాలనీ లో మాల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి 211వ,మహాత్మా జ్యోతిరావు పూలే గారికి 11వ జ్ఞాన మాల కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరయ్యి మహనీయుల విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ రూపకర్తగానే కాక ఆయన గురువు అయిన మహాత్మా జ్యోతిరావు పూలే గారు కలలు కన్న ఆశయలను సమాజంలో సమానత్వం,న్యాయం, స్వేచ్ఛ స్థాపన కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన కలలు కన్న భారత దేశాన్ని నిర్మించడానికి యువత ముందుకు రావాలి. విద్య, సామాజిక న్యాయం, చైతన్యం, హక్కుల పరిరక్షణ---ఇవి అంబేద్కర్ చూపిన మార్గాలు. వాటిని ఆచరణలో పెట్టినప్పుడే మనం మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకపోయిన వాళ్ళం అవుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఈసీఐఎల్ బిఎంఎస్ యూనియన్ సభ్యులు యోగేష్,అర్ జి కె కాలనీ మాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు యాటా రాజు, గౌరవ అధ్యక్షుడు తాడేపల్లి అబ్బులు, సలహాదారులు మోతే రాజేంద్ర ప్రసాద్,మాజీ అధ్యక్షురాలు పాడుగుల రూప చంద్రమౌళి,ప్రధాన కార్యదర్శి సానాది సాయిబాబ,కోశాధికారి చెన్నయ్య, కార్య నిర్వాహక అధ్యక్షుడు కోలాటి రాజు, మాల సంఘం సభ్యులు తగిలి రాధాకృష్ణ,పోతుల వెంకటేశ్వర రావు,అప్పారావు, అనిల్,వినాయక రావ్,గ్యాస్ వెంకటేష్,బత్తుల శ్రీనివాస్,కనకయ్య,తదితరులు,పాల్గొన్నారు.



# సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన గ్రామ సర్పంచ్ అవురుచింతల రమేష్





**కల్వకుర్తి మార్చి 23 (అక్షర గళం)** తలకొండ పల్లి మండలం మెదక్ పల్లి గ్రామంలో చీ=జు+ూ నిధుల ద్వార సీసీ రోడ్డు పనులు 5,00000 రూపాయలతో సోమవారం గ్రామ సర్పంచ్ ఎవరు చింతల రమేష్ ప్రారంభించారు. గ్రామంలో అంబేద్కర్ విగ్రహం నుండి తిరుమణి వెంకటయ్య గౌడ్ ఇంటి వరకు సీసీ రోడ్డు పనులు గ్రామ సర్పంచ్ అవురుచింతల రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోనీ అన్నీ విధుల్లో రాబోయే రోజుల్లో సీసీ రోడ్లు నిర్మించేలా కృషి చేస్తా అని అన్నారు. గ్రామ అభివృద్దే నా యొక్క ప్రధాన లక్ష్యం అని అన్నారు. అలాగే గ్రామ అభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కసిరెడ్డి సుధాకర్ రెడ్డి వార్డు సభ్యులు దరువుల ఇందిరమ్మ దరువుల జంగమ్మ దరువుల యాదయ్య అక్కలి బాలమణి గ్రామ పెద్దలు తిరుమణి విష్ణు గౌడ్ తిరుమణి నరేందర్ గౌడ్ తిరుమణి ఈశ్వర్ గౌడ్ ఫీల్డ్ అసిస్టెంట్ రాంచంద్రయ్య పంచాయతీ కార్యదర్శి జంగయ్య శానమోని భూపాల్ బోయ నరేందర్ అక్కలి నరేష్ శానమోని మాధవులు కుమ్మరి సంతు తదితరులు పాల్గొన్నారు.



# సమాజానికి గ్రంధాలయాలు ఎంతో అవసరం

## - అంబేద్కరిస్ట్ జేబీ రాజు





**కల్వకుర్తి మార్చి 23వ (అక్షర గళం)** నేటి సమాజానికి గ్రంథాలయాలు ఎంతో అవసరమని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అంబేద్కరిస్ట్ జేబీ రాజు అన్నారు. సోమవారం నాడు నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణ కేంద్రంలో పూలే అంబేద్కర్ జ్ఞాన గ్రంథాలయం వ్యవస్థాపకులు జి. సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథులుగా హాజరైనారు. సందర్భంగా జరిగిన సమావేశంలో జె బి రాజు మాట్లాడుతూ గ్రంథాలయాల ద్వారా భవిష్యత్ తరాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, దళిత బహుజనుల ఐక్యత కోసం జ్ఞాన గ్రంథాలయాలు ఎంతో దోహదపడుతాయన్నారు. ప్రతి ఒక్కరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చరిత్రతో పాటు మహనీయుల చరిత్రలను చదువుకొని వారి బాటలలో ముందుకెళ్లి చైతన్యవంతం కావాలని ఆయన అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేద దళిత వర్గాల ప్రజల మేలు కోసం బ్రిటిష్ వారితో సైతం పోరాడి హక్కులు, రిజర్వేషన్లు, సాధించడం వల్లనే నేడు దళిత బహుజనులు సమాజంలో గుర్తింపు పొందుతున్నారన్నారు. అంబేద్కర్ రిజర్వేషన్ ద్వారా ఫలితాలు అనుభవించి, తమ తోటి కులస్తులను నేడు మరుస్తున్నారని, అంబేద్కర్ రిజర్వేషన్ ద్వారా లబ్ధి పొంది తమ కులాలకు, సొసైటీకి అందించాలని సూచించారని ఆయన ఏ ఒక్క ఉద్యోగస్తులు లబ్ధి పొందిన వారు తమ సొసైటీ గురించి ఆలోచింపడం లేదని ఆయన విమర్శించారు. అంతకుముందు భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో అంబేద్కర్ రిస్టు జేబీ రాజు, పూలే అంబేద్కర్ జ్ఞాన గ్రంధాలయం వ్యవస్థాపకులు జి సుధాకర్, కల్వకుర్తి తాలూకా జేఏసీ చైర్మన్ సదానందం గౌడ్, అంబేద్కర్ వాది రాములు, కౌన్సిలర్ రామకృష్ణ, బంగారి, కురుమూర్తి రాధాకృష్ణ జర్నలిస్ట్ నాయకులు దరువుల శంకర్ , బాలయ్య బిక్షపతి రమణ, యామిని, బొజ్జన్న, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

### భగత్ సింగ్ జీవితాన్ని

# యువత ఆదర్శంగా తీసుకోవాలి

**- జూపల్లి భాస్కరరావు**



కల్వకుర్తి మార్చ్ 23 (అక్షర గళం) దేశం కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్, రాజ్ గురు, సుక్ దేవ్ జీవితాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని టిఆర్ఎస్ నాయకులు సింగిల్ విండో మాజీ చైర్మన్ జూపల్లి భాస్కరరావు అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ యువతకు ఆయన పిలుపునిచ్చారు. అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.త్యాగాలను స్మరించుకున్నారు.

# ఘనంగా 'షహీద్ దివాస్'











కల్వకుర్తి మార్చి 23 (అక్షర గళం) దేశం కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ త్యాగాలను స్మరిస్తూ కల్వకుర్తి జేపీ నగర్ గురుకుల పాఠశాలలో 'షహీద్ దివాస్' వేడుకలు ఘనంగా జరిగాయి. స్వామి వివేకానంద సేవా బృందం, మై భారత్ ఆధ్వర్యంలో విద్యార్థులు 250 జాతీయ జెండాలతో పాఠశాల ప్రాంగణంలో దేశభక్తి నినాదాలు చేస్తూ పాదయాత్ర నిర్వహించి నివాళులర్పించారు.

### మహాదేవ్‌పురంలో పర్యటించిన

# డిప్యూటీ కమిషనర్




**అక్షర గళం, కుత్బుల్లాపూర్ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా సోమవారం 18వ రోజు మహాదేవ్‌పురం పరిధిలో వీధి దీపాల సర్వే , మరమ్మత్తు పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధాన రహదారులు, కాలనీలు , అంతర్గత వీధులలో ఉన్న వీధి దీపాల పరిస్థితిని సమగ్రంగా పరిశీలించారు. పని చేయని దీపాలను గుర్తించి, తక్షణమే మరమ్మత్తులు చేశారు.. అవసరమైన చోట కొత్త బల్బులు, వైర్లు , ఇతర విద్యుత్ సామగ్రిని అమర్చడం ద్వారా వీధి దీపాల పనితీరును మెరుగుపరిచారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ కమిషనర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఎలక్ట్రికల్), మెయింటెనెన్స్ సిబ్బంది హాజరై, పనులను పర్యవేక్షించారు. వారు స్థానిక ప్రజలతో మాట్లాడి సమస్యలను తెలుసుకుని, తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ చర్యల ద్వారా మహాదేవ్‌పురం ప్రాంతంలో రాత్రి సమయంలో భద్రత , సౌకర్యాలు మెరుగుపడతాయని ఆశించారు. 99 రోజుల కార్యక్రమం ద్వారా ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడమే లక్ష్యంగా ఈ పనులు కొనసాగించారు.

### 10వ తరగతి పరీక్షలు సజావుగా

# నిర్వహించేలా చూడాలి

**- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మను చౌదరి**





**అక్షర గళం, మేడ్చల్ ప్రతినిధి:** 10వ తరగతి పరీక్షలు పూర్తయ్యే వరకు సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ పరీక్షలు సజావుగా నిర్వహించేలా చూడాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మను చౌదరి సూచించారు. శామీర్ పేట్ మండలంలోని హాకీంపేట్ లోని తెలంగాణ ప్రభుత్వ స్పోర్ట్స్ స్కూల్ లో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షల నిర్వహణను సోమవారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్షలు జరుగుతున్న తరగతి గదులలో తిరిగి విద్యార్థులు పరీక్ష వ్రాయడాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు అవసరమైన మంచినీరు, లైట్లు, ఫ్యాన్లు, మెడికల్ సౌకర్యాలు ఉన్నాయా అని జిల్లా విద్యా శాఖ అధికారిని అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రంలో మొత్తం ఎంత మంది పరీక్ష వ్రాసే విద్యార్థులు ఉన్నారని, అందులో గైరుహాజరు ఎంతమంది అని అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో జిల్లా విద్యా శాఖ అధికారి విజయ కుమారి, శామీర్ పేట్ మండల తహాసీల్దారు సుచరిత, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ రాణించాలి

**కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ**





అక్షరగళం, కుత్బుల్లాపూర్ : క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ రాణించాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ బౌరంపేట్ కార్తికేయ గ్రౌండ్స్ లో వడ్డెర సంఘం వారి క్రికెట్ టోర్నమెంట్ ను ఆయన పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలుపు కంటే క్రీడా స్ఫూర్తి, జట్టు కృషి, క్రమశిక్షణలే ఎక్కువ విలువైనవని తెలిపారు. తమ నైపుణ్యాలలో ప్రదర్శించడానికి శాశ్వత స్నేహబంధాలను పెంపొందించుకోవడానికి లభించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అన్ని జట్లుకు విజయం చేకూరాలని ఆకాంక్షిస్తూ టోర్నమెంటు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డపోతారం మున్సిపల్ బీఆర్ఎస్ యువ నాయకులు,గద్దె గణేష్, కుమార్ యాదవ్, అరికేల సురేష్ ముదిరాజ్ , బౌరంపేట బీఆర్ఎస్ యువ నాయకులు కుమ్మరి మల్లేష్, వి.తిరుపతి, రాజు, బాల్రాజ్, బాలు తదితరులు పాల్గొన్నారు..

# ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను జాప్యం లేకుండా సత్వరమే పరిష్కరించాలి

**- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మను చౌదరి**




**అక్షర గళం, మేడ్చల్ ప్రతినిధి :** ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మను చౌదరి అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అదనపు జిల్లా కలెక్టరు విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ చంద్రావతిలతో కలిసి కలెక్టరు (163) దరఖాస్తులు స్వీకరించారు.

ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ సోమవారం హౌజింగ్ డిపార్టుమెంట్ కు అధిక సంఖ్యలో (58) దరఖాస్తులు వచ్చాయని అన్నారు. ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లారీ డ్రైవర్ నిర్లక్ష్యానికి వ్యక్తి మృతి






**కీసర, మార్చి 23,(అక్షర గళం) :**కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో చెత్త లారీ ఢీ కొని వ్యక్తి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. సోమవారం లారీ డ్రైవర్ నిర్లక్ష్యానికి ఒక నిండు ప్రాణం బలైంది. బొమ్మలరామారం మండలం మల్యాల గ్రామానికి చెందిన రవీందర్ 54 సం"లు ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తుండగా కీసర ఔటర్ రింగ్ వద్ద లారీ వెనుక టైర్ల కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు.ఘటన స్థలం నుండి ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ పరారైయ్యాడు.సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు..

# ఇటుకలపాడు సర్వేనెంబర్ 458 ప్రభుత్వ భూమిని ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసిన వీఆర్వో తాసిల్దార్ పై విచారించాలి

- అక్కంగుండ్ల రెవెన్యూ పొలం పై విచారించిన గోపవరం తాసిల్దారు వేదికను విడుదల చేయాలి
- నాయన పల్లె రెవెన్యూ పొలం సర్వేనెంబర్ 217 230 231 భూ కబ్జాదారుడు నల్ల సత్యం పై కేసు నమోదు చేయాలి
- కత్తెర గండ్ల రెవెన్యూ పొలం 2227లో ఆకుల నారాయణపల్లె పేదలు కు సబ్ డివిజన్ చేసి పట్టాలి ఇవ్వాలి




**కడప** కాశి నాయన మండల పరిధిలో అక్యంగుండ్ల రెవిన్యూ గ్రామం ఏండ్ల తరబడి పేదలు సాగులో ఉన్న ప్రభుత్వ భూములు సావిశెట్టిపల్లె ,కేఎన్ కొట్టాల, ఆకుల నారాయణపల్లె ,మిద్దెల గ్రామలకు చెందిన నిరుపేదలకు పట్టాలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్వేష్ ఎంబడి పోలయ్య జకరయ్య వెంకటేష్ డిమాండ్ చేశారు సోమవారం ఉదయం బద్వేల్ ఆర్డీవో కార్యాలయం ఎదుట వరి కుంట్ల, నాయన పల్లె, ఆకుల నారాయణపల్లె, కేఎన్ కొట్టాల, మిద్దెల, సావిశెట్టిపల్లె తదితర గ్రామాలకు చెందిన భూమిలేని నిరుపేదలు సాగులో ఉన్న పేదలు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అన్వేష్ ఎంబడి పోలయ్య కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జకరయ్య, వెంకటేష్ మాట్లాడుతూ ఇటికలపాడు రెవెన్యూ గ్రామం సర్వేనెంబర్ 458 లో 18 ఎకరాల 40 సెంట్లు ప్రభుత్వ భూమిని 2019 సంవత్సరం స్థానిక వీఆర్వో వేణు గోపాల్ ఇన్చార్జి తాసిల్దారు సుధీర్ ఇద్దరు కలిసి ప్రకాశం జిల్లా సి ఎస్ పురం మండలం చిన్నపనాయన పల్లె గ్రామానికి చెందిన యనమల రాములు అను ఆమె పేరుతో ఆన్లైన్ చేసి సబ్ రిజిస్ట్రేషన్ లో రిజిస్ట్రేషన్ చేసి ఇటుకలపాడు గ్రామానికి చెందిన సుభ రాజేశ్వరరావు కు అమ్మారు ఆ భూమి ఆర్ హెచ్ లో ఈసీ లో ప్రభుత్వ భూమిగా నమోదైనది అన్నారు.కాబట్టి వెంటనే వీఆర్వో వేణుగోపాల్ ఉప తాసిల్దార్ అయిన సుధీర్ పై విచారించి చట్టపరమైన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.నాయన పల్లె రెవెన్యూ పొలం సర్వేనెంబర్ 217 230 231 ఎమ్మెల్సీ గోవిందరెడ్డి సమీప బంధువైన సత్యనారాయణ రెడ్డి అలియాస్ నల్ల సత్యం వరికుంట్ల నిరుపేదల భూములు పత్రికా విలేకరుల సాగులో ఉన్న భూములను దౌర్జన్యంగా వైసీపీ ప్రభుత్వంలో 200 ఎకరాలు సాగు చేసి జలకల పథకం కింద బోర్లు వేయించు కొన్నారు. కరెంటు ట్రాన్స్ఫారాలు బిగించుకొని అరిటి, జొన్న తదితర పంటలు సాగు చేస్తున్నాడు. ఆ భూములను గతంలో జాయింట్ కలెక్టర్ అద్విసింగ్ ఆర్డీఓ చంద్రమోహన్ పరిశీలించి ప్రభుత్వ బోర్డులు ఏర్పాటు చేశారు. కానీ యధావిధిగా పంటలు సాగు చేస్తున్నాడు.ఇప్పటివరకు ఆ భూములను స్వాధీనం చేసుకోలేకపోతున్నారు.వెంటనే స్వాధీనం చేసుకొని వరికుంట్ల, నాయన పల్లె భూమిలేని నిరుపేదలకు భూ పంపిణీ అమలు చేయాలని కోరారు.

## అపురూపం శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి కళ్యాణ,రథోత్సవ వేడుకలు

- అధిక సంఖ్యలో హాజరైన భక్తులు.



**తుగ్గలి:**మండల పరిధిలోని గల ఎద్దుల దొడ్డి గ్రామంలో వెలసిన శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి కళ్యాణ రథోత్సవ వేడుకలు సోమవారం రోజున అంగరంగ వైభవంగా జరిగాయి.సోమవారం రోజున ఉదయం వేద పండితుల ఆధ్వర్యంలో వినాయక పూజ ను నిర్వహించారు.అనంతరం పంచభూతాల సాక్షిగా శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి కళ్యాణాన్ని భక్తుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.సాయంకాలం ఐదు గంటలకు గ్రామ ప్రజల మరియు పెద్దల ఆధ్వర్యంలో శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఉత్సవం మూర్తులను రథంలో కూర్చోబెట్టి రథోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. రథోత్సవ వేడుకలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తుగ్గలి ఎస్సై నరేష్ తమ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో బడ్జెట్లో బీసీలకు మొండిచేయి

- వనపర్తి జిల్లాలో టీఆర్పీ నిరసన



**వనపర్తి** వనపర్తి జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ. బడ్జెట్‌లో బీసీలకు జరిగిన అన్యాయంపై వనపర్తి జిల్లాలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీ ఆర్ పి ) భారీ నిరసన చేపట్టింది. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం ఏటా రూ. 20,000 కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రస్తుతం కేవలం రూ. 12,000 కోట్లే కేటాయించడం బీసీలను వంచించడమేనని పార్టీ జిల్లా అధ్యక్షుడు దండే విజయ్ యాదవ్ విమర్శించారు. 60 శాతం ఉన్న బీసీలకు కేవలం 6 శాతం నిధులే ఇవ్వడం సామాజిక న్యాయానికి విరుద్ధమని మండిపడ్డారు. ఈ సందర్భంగా నల్ల బ్యాడ్జీలతో ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ప్రభుత్వం తన వైఖరి మార్చుకోకుంటే రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేస్తామని జిల్లా అధ్యక్షులు దండే విజయ్ యాదవ్ ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు దండే విజయ్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి స్వామి, జిల్లా నాయకులు బాలరాజ్ సాగర్, చిర్ల కృష్ణసాగర్, సత్యం సాగర్, నాయకులు శివ, తాడిపర్తి అరుణ్ కుమార్, తాడిపర్తి దేవేందర్, తాడిపర్తి ఏడి మాలిక్, ఏదుల భాను, అప్పరాల విష్ణుసాగర్, అప్పరాల మహేష్, గోపాల్ పెట్ మండల అధ్యక్షులు దండు రాములు, తదితరులు పాల్గొన్నారు

## యాత్రా యోచనలో జీవన్ రెడ్డి

వైఎస్ జగన్ తనకు కాంగ్రెస్లో అన్యాయం జరిగిందనే సెంటిమెంట్తో ఎలాగైతే ప్రజల్లోకి వెళ్లారో, ఇప్పుడు జీవన్ రెడ్డి కూడా అదే బాట పట్టారు. మార్చి 25న అధికారికంగా కాంగ్రెస్కు రాజీనామా చేసిన తర్వాత, గ్రామ గ్రామాన తిరుగుతూ తన ఆవేదనను ప్రజలకు వివరించి, సానుభూతిని కూడగట్టాలని ప్లాన్ చేస్తున్నారు. జీవన్ రెడ్డి ఇప్పటికే తన తదుపరి రాజకీయ అడుగులపై ఒక స్పష్టతకు వచ్చినట్లు తెలుస్తోంది. ప్రాథమిక చర్చలు పూర్తి చేశారు. కాంగ్రెస్ అధిష్టానం తనను విస్మరించిందనే పాయింట్ను బలంగా వాడుకుంటూ, ఈ రెండు పార్టీలలో ఏదో ఒక దానిలో చేరడం ద్వారా తన ఉనికిని చాటుకోవాలని చూస్తున్నారు. తెలంగాణలో ప్రస్తుతం మారుతున్న రాజకీయ సమీకరణాల దృష్ట్యా, ఆయన ఏ జెండా పడతారనేది జగిత్యాల నియోజకవర్గంలో తీవ్ర ఉత్కంఠను రేపుతోంది.

## ధరలు తగ్గిన బంగారం

కొంతకాలంగా కొండెక్కి కూర్చున్న బంగారం, వెండి ధరలు ఇవాళ ఊహించని రీతిలో కుప్పకూలాయి. అంతర్జాతీయ మార్కెట్లో చోటుచేసుకున్న అనూహ్య పరిణామాల ప్రభావం దేశీయ బులియన్ మార్కెట్పై స్పష్టంగా కనిపిస్తోంది. 24 క్యారెట్ల బంగారం (10 గ్రాములు) నిన్నటితో పోలిస్తే ఏకంగా రూ. 5,950 తగ్గింది. 22 క్యారెట్ల బంగారం (10 గ్రాములు) ధర రూ. 5,450 పతనమై రూ. 1,28,350 కు చేరింది. కిలో వెండి ధర ఏకంగా రూ. 20,000 తగ్గింది. ప్రస్తుతం కిలో వెండి రూ. 2,30,000 పలుకుతోంది. అంతర్జాతీయంగా డాలర్ విలువ పెరగడం, పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో మదుపర్లు బంగారంపై పెట్టుబడులు ఉపసంహరించుకుంటున్నారు.

## కొండెక్కిన కోడి ధరలు

మాంసం ప్రియులకు షాకింగ్ న్యూస్. ఎందుకంటే చికెన్ ధరలు భారీగా పెరిగాయి. గత కొన్ని రోజులుగా పెరుగుతూ వస్తున్న చికెన్ ధరలు.. తాజాగా భారీ స్థాయిలో ఎగబాకుతోంది. ధరలు కొండెక్కుతున్నాయి. ఆదివారం బహిరంగ మార్కెట్లో కిలో చికెన్ (స్కిన్లెస్) ధర రూ.340 వరకు ఉండగా, అదే వారం రోజుల కిందట కిలో చికెన్ ధర రూ.260 వరకు ఉంది. చికెన్ ధరలు ఒక్కసారి పెరగడంతో సామాన్యులు కష్టంగా మారిపోయింది.

ముందే యుద్ధం కారణంగా ఒక్కొక్కటిగా ధరలు పెరిగిపోతుండటంతో సామాన్య ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పుడు చికెన్ ధరలు పెరగడం మరింత ఆందోళన కలిగిస్తోంది.గతంలో ఒక గుడ్డు ధర రూ.8 వరకు ఉండగా.. ఇప్పుడు రూ.4..20 పైసల వద్ద కొనసగుతోంది. కోడిగుడ్లు ఎగుమతి ఆగిపోవడంతో ధరలు పడిపోయాయని పౌల్ట్రీ యజమానులు చెబుతున్నారు.

## మద్రాస్ హైకోర్టుకు చేరిన శ్రీదేవి ఆస్తి వివాదం..

**చెన్నై,** అతిలోక సుందరి, దివంగత నటి శ్రీదేవికి చెందిన ఆస్తి వివాదంపై ఆమె భర్త, ప్రముఖ నిర్మాత బోనీ కపూర్ , కుమార్తెలు జాన్వీ కపూర్ , ఖుషి కపూర్ మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు. తమ కుటుంబ ఆస్తిని కొందరు వ్యక్తులు అక్రమంగా ఆక్రమించుకుని ఇబ్బందులకు గురిచేస్తున్నారంటూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ వివాదాన్ని పరిశీలించిన న్యాయస్థానం కీలక ఆదేశాలు జారీ చేస్తూ, తదుపరి విచారణను మార్చి 26, 2026కి వాయిదా వేసింది. చెంగల్పట్టులోని సుమారు 4.7 ఎకరాల స్థలంపై హక్కుల కోసం కొందరు వ్యక్తులు దాఖలు చేసిన సివిల్ దావాను కొట్టివేయాలని కోరుతూ బోనీ కపూర్ కుటుంబం జాయింట్ పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్ను విచారించిన జస్టిస్ టి.వి. తమిళ్సెల్వి నేతృత్వంలోని ధర్మాసనం, స్థానిక కోర్టులో జరుగుతున్న చర్యలపై తాత్కాలిక స్టే విధించింది. దీనివల్ల ప్రస్తుతానికి కపూర్ కుటుంబానికి కొంత ఊరట లభించినట్లయింది. అసలు ఈ వివాదం 1988లో మొదలైంది. చెన్నైలోని ఈస్ట్ కోస్ట్ రోడ్డులో ఉన్న ఈ విలువైన ఆస్తిని శ్రీదేవి ఏప్రిల్ 19, 1988న చట్టబద్ధంగా కొనుగోలు చేశారు. ఈ భూమికి అసలైన యజమాని ఎం.సి. సంబంధ ముదలియార్. ఆయన కుటుంబ సభ్యుల మధ్య 1960లో జరిగిన ఆస్తి పంపకాల ఒప్పందం ఆధారంగానే శ్రీదేవి ఈ స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. అప్పటి నుండి ఈ ఆస్తి ఆమె కుటుంబం ఆధీనంలోనే ఉంది.అయితే, ముదలియార్ వారసులమంటూ ముగ్గురు వ్యక్తులు ఈ ఆస్తిపై హక్కులు కోరుతూ వివాదం సృష్టించారు. దీనిపై బోనీ కపూర్ కోర్టులో బలమైన వాదనలు వినిపించారు. సదరు వ్యక్తులు 2005లో తాంబరం తహసీల్దార్ నుండి వారసత్వ ధ్రువపత్రాన్ని పొందారు.

అయితే ముదలియార్ కుటుంబం అసలు తాంబరంలో నివసించలేదని, మైలాపూర్లో ఉండేవారని బోనీ కపూర్ కోర్టు దృష్టికి తెచ్చారు. వారసులమని చెప్పుకుంటున్న వారిలో ఒకరు ముదలియార్ కుమారుడి రెండో భార్య అని క్లెయిమ్ చేస్తున్నారు. కానీ, మొదటి భార్య బతికి ఉండగానే జరిగిన ఈ వివాహం చట్టబద్ధం కాదని, హిందూ వారసత్వ చట్టం ప్రకారం వారికి ఆస్తిలో వాటా ఉండదని బోనీ కపూర్ తరపు న్యాయవాది వాదనలు వినిపించారు.ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ ఎన్. ఆనంద్ వెంకటేష్, ఆ ముగ్గురు వ్యక్తుల పేరుతో ఉన్న మోసపూరిత వారసత్వ ధ్రువపత్రాన్ని రద్దు చేయాలని ఆదేశించారు. దీనిపై నాలుగు వారాల్లోగా తగిన నిర్ణయం తీసుకోవాలని తాంబరం తాలూకా తహసీల్దార్కు స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఈ హైకేసు హైకోర్టు పరిధిలో ఉంది. మోసపూరిత పత్రాలతో తమను ఇబ్బందులకు గురిచేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని శ్రీదేవి కుటుంబం కోరుతోంది. వచ్చే విచారణలో కోర్టు ఎలాంటి తుది నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.

## అధికారులు,సిబ్బంది సమయపాలన పాటించాలి

- ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.
- ప్రభుత్వ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి:** సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,కార్యాలయాల్లో పనిచేసే అధికారులు,సిబ్బంది సమయపాలన పాటించాలని, ప్రభుత్వ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కార్యాలయాల్లో ప్రతి ఫైల్ పకడ్బందీగా రికార్డు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. కార్యాలయంలో నిరుపయోగంగా ఉన్న పాత స్కానర్ ,ప్రింటర్ మొదలైన సామాగ్రి తొలగించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలను ఎక్కువ సమయం ఎదురు చూసేలా చూడవద్దని, వారి దరఖాస్తులను మానవతా దృక్పథంతో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రకాష్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్



**భద్రాద్రి** కొత్తగూడెం పట్టణంలో సోమవారం జిల్లా కలెక్టర్ అంకిత్ పదవ తరగతి వార్షిక పరీక్షలు జరుగుతున్న పలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ హై స్కూల్, సెయింట్ మేరీస్ హై స్కూల్, బాబు క్యాంపు పీఎం శ్రీ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను సందర్శించి పరీక్షల నిర్వహణపై సమగ్రంగా పరిశీలించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా సజావుగా జరుగుతున్నాయా అనే అంశంపై ప్రత్యేక దృష్టి సారించారు.పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై కలెక్టర్ ప్రత్యేకంగా ఆరా తీశారు. త్రాగునీరు, విద్యుత్, సరైన కూర్చునే ఏర్పాట్లు, గదుల పరిశుభ్రత, ప్రశాంత వాతావరణం వంటి అంశాలను పరిశీలించి, అవసరమైన చోట్ల తక్షణమే మెరుగులు చేర్చాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయగల వాతావరణాన్ని కల్పించాలన్నారు.పరీక్షల నిర్వహణలో నిబంధనలు కచ్చితంగా పాటించాలని, ఎలాంటి అక్రమాలు, మాల్‌ప్రాక్టీస్‌కు అవకాశం ఇవ్వకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల్లో నియమించిన ఇన్విజిలేటర్లు, సిబ్బంది తమ విధులను బాధ్యతగా నిర్వహించాలని సూచించారు. పరీక్షల పారదర్శకతను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు .పరీక్షా కేంద్రాల పరిసరాల్లో సెక్షన్ 163 (బి) అమలు, భద్రతా చర్యలు, పోలీసు బందోబస్తు వంటి అంశాలపై కూడా కలెక్టర్ సమీక్షించారు. పరీక్షా కేంద్రాల వద్ద అనవసరంగా గుంపులు గుమికూడకుండా చర్యలు తీసుకోవాలని, బయటి వ్యక్తుల ప్రవేశాన్ని నియంత్రించాలని అధికారులకు సూచించారు.ఈ తనిఖీలలో భాగంగా కలెక్టర్ విద్యార్థుల హాజరు శాతాన్ని అడిగి తెలుసుకున్నారు. సింగరేణి కాలరీస్ హై స్కూల్ సహా అన్ని పరీక్షా కేంద్రాల్లో 100 శాతం హాజరు నమోదైనట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ఈ తనిఖీల్లో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాగంటి గోపినాథ్ కుటుంబంలో మరో విషాదం




హైదరాబాద్లోని నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్ (ఖీఖీ)పై నిన్న అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కుమార్తెలు ప్రయాణిస్తున్న ఫార్చ్యూనర్ కారు బోల్తా పడింది. ఈ ఘటనలో ఆయన పెద్ద కుమార్తె అక్షర పరిస్థితి అత్యంత విషమంగా ఉందని సమాచారం. రెండో కుమార్తె దిశర స్వల్ప గాయాలతో సురక్షితంగా బయటపడ్డారు. ప్రస్తుతం బాధితులకు గచ్చిబౌలిలోని ంఎఉ ఆసుపత్రిలో అత్యవసర చికిత్స అందిస్తున్నారు. అతివేగమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని ప్రాథమికంగా తెలుస్తోంది.

# భారీ నష్టాల్లో మార్కెట్లు

స్టాక్ మార్కెట్‌లో భారీ పతనం కనిపించింది. కీలక బెంచ్‌మార్క్ సూచీలు బిఎస్‌ఈ సెన్సెక్స్, ఎన్ఎస్ఇ నిఫ్టీ 50 భారీ నష్టాలతో ముగిసాయి. 30 షేర్ల బిఎస్‌ఈ సెన్సెక్స్ ఇండెక్స్ 800.38 పాయింట్లు లేదా 1.07 శాతం పతనంతో ప్రారంభమైంది. మధ్యాహ్నం సుమారు 12:50 గంటలకు సెన్సెక్స్ 1900 పాయింట్లు పతనమై 72,686 స్థాయి వద్ద ట్రేడవుతోంది.పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల వల్ల ముడి చమురు ధరలు పెరుగుతూనే ఉన్నాయిభారత స్టాక్ మార్కెట్ నుండి విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్ల నిధులు నిరంతరం బయటకు వెళ్లిపోతున్నాయి. వారి పెట్టుబడిని విత్ డ్రా చేసుకుంటున్నారు. మార్చి నెలలో ఇప్పటి వరకు వారు నికర కొనుగోళ్లు చేసిన రోజంటూ ఒక్కటి కూడా లేదు. మార్చి 20 వరకు వారు సుమారు రూ. 90,152 కోట్లను మార్కెట్ నుండి విదేశీ ఇన్వెస్టర్లు వెనక్కి తీసుకున్నారు.ఇరాన్– అమెరికా, ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న యుద్ధం కారణంగా ప్రపంచ మార్కెట్లలో వాతావరణం సరిగాలేదు. ఆసియా మార్కెట్లలో 3 శాతం వరకు క్షీణత కనిపించింది. దీని ప్రభావంతో భారత మార్కెట్లు కూడా పడిపోయాయి.

# రాష్ట్రాలకు పెరిగిన సిలెండర్లు

**ముంబై,** పశ్చిమ ఆసియాలో యుద్ధం కారణంగా భారత్‌లో ఏర్పడిన ఇంధన సంక్షోభం సమయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వాణిజ్య ఒఖఉ సరఫరాను పెంచి, సంక్షోభానికి ముందున్న స్థాయికి 50 శాతం వరకు పెంచారు. ప్రభుత్వం ప్రధానంగా ఆహార సేవా రంగం, సామాజిక వంటశాలలపై ఫోకస్ చేసింది. తద్వారా సామాన్య ప్రజలకు ఊరట కలగనుంది. దాంతో అత్యవసర సేవలు ప్రభావితం కాకుండా ఉంటాయి,కేంద్ర ప్రభుత్వం ఖఔఉ పైప్డ్ నేచురల్ గ్యాస్ వైపు మారడంపై ప్రజలను ప్రోత్సహిస్తోంది. దీని కోసం తప్పనిసరి రిజిస్ట్రేషన్ ప్రక్రియను కూడా అమలు చేస్తున్నారు. పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ ప్రకారం, ఈ అదనపు 20 శాతం ఒఖఉని అత్యధిక అవసరం ఉన్న ప్రాంతాలకు ప్రాధాన్యతనిస్తారు. వీటిలో రెస్టారెంట్లు, ధాబాలు, హోటళ్లు, పారిశ్రామిక క్యాంటీన్లు, ఆహార ప్రాసెసింగ్, పాల యూనిట్లు, ప్రభుత్వ సబ్సిడీతో నడిచే క్యాంటీన్లు, సామాజిక వంటశాలలు, వలస కార్మికులకు 5 కిలోల సిలిండర్లు ఉన్నాయి

## భగత్ సింగ్ త్యాగాలను స్మరించుకోని

# వారి బాటలో నడవాలి

**- భగత్ సింగ్ వర్ధంతి సామ్రాజ్యవాద వ్యతిరేక దినం.**


**- సిపిఎం కార్యాలయంలో ఘనంగా భగసింగ్ వర్ధంతి.**

**- సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్ర శేఖర్**



**కడప** సోమవారం ఉదయం 10 గంటలకు, కడప స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయంలో, భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం ఆధ్వర్యంలో సర్దార్ భగత్ సింగ్ 95వ వర్ధంతి సభ నిర్వహించారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సిపిఎం కడప జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ... భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లు సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో, దేశ స్వాతంత్ర్యం కోసం ఉరికంబాలు ముద్దాడారని వారి త్యాగాలు ఫలితంగా భారతదేశ స్వాతంత్రోద్యమం వేగం పుంజుకొని స్వాతంత్రం సాధించిందని వారు కొనియాడారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ వారి బాటలో నేటి యువత నడవాలన్నారు. దేశ సమైక్యత, సమగ్రతల కోసం, బ్రిటీస్ వలస పరిపాలనకు వ్యతిరేకంగా, సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో అసువులు బాసిన భగత్ సింగ్ అనుచరులు చంద్రశేఖర్ ఆజాద్ లాంటి ఎంతోమంది త్యాగాలు నేటి యువత తెలుసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ.రామ్మోహన్, జిల్లా కమిటీ సభ్యులు కే.శ్రీనివాసులు రెడ్డి, బీ.దస్తగిరి రెడ్డి, సిపిఎం కడప నగర కమిటీ సభ్యులు చంద్రారెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.శివకుమార్, జిల్లా కార్యదర్శి జి.సునీల్ కుమార్, పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు రామకృష్ణారెడ్డి, కెవిపిఎస్ కడప పట్టణ కార్యదర్శి నరసింహులు తదితరులు మాట్లాడారు

## శ్రీ విజయదుర్గాదేవి అమ్మవారి సేవలో కడప జిల్లా ముద్దుబిడ్డ భారత్ క్రికెట్ క్రీడాకారిణి నల్లపురెడ్డి శ్రీచరణిరెడ్డి



**కడప** ధికడప నగరంలోనీ శ్రీ విజయదుర్గాదేవి అమ్మవారిని దర్శించుకున్న భారత్ క్రికెట్ క్రీడాకారిణి నల్లపురెడ్డి శ్రీచరణి. .ఆమెకు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికి అమ్మవారి పట్టు వస్త్రాలతో ఘనంగా శ్రీచరణి ని శ్రీశ్రీశ్రీ విజయ దుర్గా దేవి దేవస్థానం ఆలయ నిర్వాహకులు సుధా దుర్గాప్రసాద్ గారు మరియు ఆలయ వ్యవస్థాపకులు సుధా మల్లికార్జున రావు గారు ఘనంగా సన్మానించారు... ఆమె వెంట ఆమె తండ్రి తల్లి ఇతర బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అందుబాటులో పశు వైద్య సేవలు

**- రాంపల్లి గ్రామంలో గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం.**



**తుగ్గలి:** తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రతి గ్రామం నందు రైతులకు పశు వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని తుగ్గలి మండల అధ్యక్షులు తిరుపాల్ నాయుడు తెలియజేశారు.సోమవారం రోజున తుగ్గలి మండలం పరిధిలోని గల రాంపల్లి గ్రామం నందు ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. జాతీయ పశు వ్యాధి నియంత్రణ కార్యక్రమం ద్వారా మార్చి 16 నుండి ఏప్రిల్ 29 వరకు పశువులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో అన్ని సచివాలయాల వద్ద అనిమల్ హస్బెండరీ అసిస్టెంట్ అధికారుల ద్వారా ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ కొరకు ఉచితంగా టీకాలు వేస్తున్నట్లు ఆయన తెలియజేశారు. పశువులలో సంక్రమించే గాలికుంటు వ్యాధి నివారణ కొరకు ప్రభుత్వాలు ఈ టీకాను రైతులకు అందుబాటులోకి తీసుకువచ్చాయని ఆయన తెలియజేశారు.ఈ టీకాను పశువులకు వేయించడం ద్వారా ఎటువంటి వ్యాధులు సంక్రమించవని ఆయన తెలియజేశారు.కావున రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎనిమల్ హస్బెండరీ అసిస్టెంట్ వంశీ,ఖలందర్,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ లక్ష్యాలను సమర్థవంతంగా అమలు చేయాలి

## - జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్** ప్రజావాణి పోర్టల్ లో నమోదైన ఫిర్యాదులను నెల రోజుల్లోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిష అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల అర్జీలను ఆయన స్వయంగా స్వీకరించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, సామాజిక భద్రతా పెన్షన్లు, ఉపాధి హామీ పనులు, భూభారతి సమస్యలు తదితర అంశాలకు సంబంధించి మొత్తం 93 అర్జీలు రావడం జరిగిందని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా వివిధ శాఖల జిల్లా అధికారుల సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి ద్వారా అందే ఫిర్యాదులను 30 రోజుల్లోపు పరిష్కరించాలని, మండల స్థాయిలో ఎంపిడిఓలు, ఇతర అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి, యాక్షన్ టేకెన్ రిపోర్ట్‌లను పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. పదేపదే ఒకే సమస్యపై ఫిర్యాదులు రాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని, అప్పీల్ కేసులను రెండు మూడు రోజుల్లోనే పరిష్కరించాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులకు అందించే భోజన నాణ్యత విషయంలో రాజీ పడకూడదని, కొత్త మెనూ ప్రకారం బ్రేక్ ఫాస్ట్, లంచ్, డిన్నర్ సకాలంలో అందించాలని, పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. బియ్యంలో పురుగులు వచ్చినట్లైతే సరఫరాదారుల నుంచి సరుకులను తిరిగి పంపించి, నాణ్యమైనవి తెప్పించాలని ఆదేశించారు. పెంచిన రేట్ల ప్రకారం సరుకుల సరఫరా సక్రమంగా ఉండాలని, ప్రత్యేక అధికారులు వారానికి కనీసం రెండుసార్లు హాస్టళ్లను సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని స్పష్టం చేశారు. అలాగే, వివిధ ప్రభుత్వ శాఖల పేరుతో ఉన్న మున్సిపల్ ఆస్తి పన్ను బకాయిలను వెంటనే చెల్లించాలని, సంబంధిత హెచ్.ఓ.డి లు ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. ఏప్రిల్ 1 నుండి 7 వరకు నిర్వహించే 'ఆరోగ్య వారోత్సవాల'ను



విజయవంతం చేయాలని ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా 'ఫుడ్ సేఫ్టీ మేళాలు' నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు.అనంతరం పవిత్ర రంజాన్ మాసంలో నిరంతరం సేవలందించినందుకు గాను జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు, సిబ్బందిని అమన్ ఫౌండేషన్ స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు.ఈ ప్రజావాణి లో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఆర్డీఓ స్రవంతి, డిఆర్డీఓ రవీందర్, డివైఎస్ఓ శ్రీనివాస్, డిఏండబ్ల్యూఓ కలీం, డిపిఓ రమేష్, తహసీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ రాజు, ఫౌండేషన్ అధ్యక్షుడు అర్ఫాత్ ఖాన్, ఫౌండేషన్ ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆ ముగ్గురికి పోలీసు కస్టడీ

**హైదరాబాద్** మొయినాబాద్ ఫామ్ హౌజ్ డ్రగ్స్ కేసులో రిమాండ్ లో ఉన్న కీలక సూత్రధారి మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి.. కాల్పుల ఘటనకు సంబంధించి అతనితో పాటు అరెస్ట్ అయిన రోహిత్ సోదరుడు పంజుగుల రితేష్ రెడ్, మరో నిందితుడు నమిత్ శర్మ లను మూడు రోజులపాటు పోలీస్ కస్టడీకి కోర్టు అనుమతించింది. కోర్టు ఆదేశాల ప్రకారం సోమవారం సాయంత్రం నుండి 26వ తేదీ సాయంత్రం వరకు నిందితులను చంచల్ గూడ జైలు నుండి అదుపులోకి తీసుకుని విచారించే అవకాశం ఉంది. డ్రగ్స్ మూలలు.. కాల్పుల వ్యవహారం.. డ్రగ్స్ పార్టీ కారణాలపై రోహిత్ రెడ్డి నోరు విప్పితే అన్ని విషయాలు బయటకు రావొచ్చు.

# ఏపీలో అతిపెద్ద స్టీల్ ప్లాంట్...

**- శంకుస్థాపన చేసిన సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి కుమారస్వామి**

ఆంధ్రప్రదేశ్‌లో అనకాపల్లి జిల్లా నక్కపల్లి సమీపంలోని రాజయ్యపేటలో అతిపెద్ద స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నారు. రూ.1,35,964 కోట్ల భారీ పెట్టుబడితో ఏర్పాటు చేయనున్న ఆర్సెలార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్‌కు నేటి సాయంత్రం భూమిపూజ నిర్వహించారు. రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతికి ఈ ప్లాంట్ కీలకం కానుంది.ఈ కార్యక్రమానికి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామి, కేంద్ర సహాయమంత్రి శ్రీనివాస వర్మ, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, ఆర్సెలార్ మిట్టల్ అధినేత లక్ష్మీ మిట్టల్, కంపెనీ ప్రతినిధులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. అనంతరం వారు శిలాఫలకం ఆవిష్కరించారు.అంతకుముందు, స్టీల్ ప్లాంట్ నిర్మాణ నమూనాను లక్ష్మీ మిట్టల్.. సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి కుమారస్వామికి వివరించారు. అనంతరం, నేతలందరూ ప్లాంట్ స్థలంలో ఏర్పాటు చేసిన ఎక్స్‌పీరియన్స్ జోన్‌ను సందర్శించారు.రాజయ్యపేటలో నిర్మిస్తున్న ఈ ప్లాంట్ ద్వారా ఏడాదికి 17.8 మిలియన్ టన్నుల ఉక్కును ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. నిర్మాణ పనులు పూర్తి చేసి 2029 నుంచి ఉత్పత్తిని ప్రారంభించాలని కంపెనీ ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ భారీ ప్రాజెక్టు రాష్ట్ర పారిశ్రామిక ముఖచిత్రాన్ని మార్చగలదని అంచనా వేస్తున్నారు. దీనిద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు లక్ష మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

## పోలీసు విధులను ఆటంకపరిచిన వారిపై

# కఠిన చర్యలు తప్పవు

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



**ఆదిలాబాద్,** జిల్లాలో శాంతి భద్రతలను కాపాడటంలో భాగంగా 24 గంటలు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందికి ఆటంకం కలిగించే వారిపై కఠిన మైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరించారు. ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణ పోలీసుల ప్రధాన బాధ్యతగా ఉంటూ, విధుల్లో ఉన్న సిబ్బందిపై దౌర్జన్యానికి పాల్పడడం, విధులను అడ్డుకోవడం వంటి చర్యలు అసలు సహించబోమని స్పష్టం చేశారు. జిల్లాలో ఇటీవల నార్నూర్, ఉట్నూర్, ఇచ్చోడ పోలీస్ స్టేషన్ పరిధుల్లో చోటుచేసుకున్న మూడు వేర్వేరు ఘటనల్లో పోలీసు విధులకు ఆటంకం కలిగించిన వారిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ ఘటనలకు సంబంధించి మొత్తం ముగ్గురు నిందితులను అరెస్టు చేసి, న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు సంబంధిత పోలీస్ స్టేషన్లకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. ప్రజలు చట్టాన్ని గౌరవిస్తూ, పోలీసు సిబ్బందికి సహకరించాలని, ఎలాంటి సమస్యలు తలెత్తినప్పుడు చట్టబద్ధ మార్గాలను ఆశ్రయించాలని సూచించారు. పోలీసులపై దాడులు, విధులకు అడ్డంకులు కలిగించడం వంటి చర్యలు తీవ్రమైన నేరాలుగా పరిగణించబడతాయని, అలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.జిల్లాలో శాంతి భద్రతలను కాపాడటానికి, నేరాలను అరికట్టడానికి పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని, ప్రజల సహకారం పోలీసులకు అత్యంత అవసరమని ఎస్పీ పేర్కొన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి, అనుమానాస్పద వ్యక్తులు లేదా ఘటనలపై సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు.

# మిర్చీ రైతులకు ఊరట

ఏపీలో జనవరి నుంచి మిర్చి ధరల్లో క్రమ క్రమంగా పెరుగుదల కనిపించింది. క్వింటాలుకు సగటున రూ.20 వేల వరకు ధర లభిస్తోంది. జనవరి నుంచి ఇప్పటి వరకు సగటున క్వింటాలుకు రూ.5 వేలకు పైగానే ధర పెరిగింది. మిర్చికి డిమాండ్ పెరగడంతో వ్యాపారులు నేరుగా గ్రామాలకు చేరుకుని మధ్యవర్తుల జోక్యం లేకుండానే రైతుల వద్ద నుంచి పంట కొనుగోలు చేస్తున్నారు. ఇక గుంటూరు మార్కెట్ యార్డుకు గత వారంలో 1.29 లక్షల బస్తాల మిరప రాగా.. ఇందులో ఏకంగా 1.26 లక్షల బస్తాల వరకు అమ్ముడయ్యాయి. ఉత్పత్తి తగ్గడంతో డిమాండ్ పెరిగినట్లైంది. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్లో డిమాండ్ అధికంగా ఉండటంతో జనవరి నెల నుంచే ధరల్లో మార్పులు చోటు చేసుకున్నాయి. గతేడాది క్వింటాల్ మిర్చీ కేవలం రూ. 10 వేలలోపు మాత్రమే పలికింది. ఈ సారి రూ.20 వేలకు పైగానే ధర పలుకుతోంది. తేజ మిర్చి ధర జనవరి, ఫిబ్రవరిలో రూ.15 వేలు ఉంటే ప్రస్తుతం ఏకంగా రూ.19,500కు చేరుకుంది. తాలు రకం కూడా క్వింటాలు ధర రూ.10 వేలకు పైగానే పలుకుతుంది.

## రైతులను చైతన్య పరచడానికే

# ఏపీ:ఏఐఎంఎస్ యాప్

**- ఏవో సురేష్ కుమార్**

**తుగ్గలి:** రైతులకు సరైన సమయంలో సమాచారం అందించి రైతులను చైతన్య పరచడానికే రాష్ట్ర ప్రభుత్వం ఏపీ ఏఐఎంఎస్ యాప్ ను అందుబాటులోకి తీసుకొని వచ్చిందని మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు తెలియజేశారు. సోమవారం రోజున విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏపీ ఏఐఎంఎస్ యాప్ ద్వారా రైతులకు పంటల యాజమాన్యం గురించి,తెగుళ్ళ నివారణ గురించి,ప్రభుత్వ పథకాల గురించి,వ్యవసాయ శాఖ అధికారుల సమాచారం గురించి ఈ యాప్ తెలియజేస్తుందని ఆయన వివరించారు. అదేవిధంగా ఈ యాప్ ద్వారా వాతావరణ పరిస్థితులను,పంట ధాన్యాల మార్కెట్ స్థితిగతులను,పంటలకు సోగిన తెగులు నివారణ సూచనలను,ప్రభుత్వం అందించే యంత్రాలు వివరాలను ఈ యాప్ ద్వారా సులభంగా తెలుసుకోవచ్చని ఆయన తెలియజేశారు.రైతులకు సంబంధించిన సమస్యలను కూడా ఈ యాప్ ద్వారానే వ్యవసాయ శాఖ అధికారులు పరిష్కార మార్గం తెలియజేస్తారని ఆయన తెలియజేశారు.కావున రైతులందరూఏపీఏఐఎంఎస్ యాప్ ను ఫోన్ నందు ఇన్స్టాల్ చేసుకుని యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియజేశారు. అదేవిధంగా రైతు విశిష్ట సంఖ్య పెండింగ్ గల రైతులు ఆర్ఎస్కే లను సంప్రదించి విశిష్ట సంఖ్యను పొందాలని,విశిష్ట సంఖ్యలేని రైతులకు ప్రభుత్వం నుంచి అందే ఏ పథకాలు వర్తించవని మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ లక్ష్మీ నారాయణ,విఏఏ సూర్య ప్రకాశ్ రెడ్డి,ఎంపీఈఓ స్రవంతి మరియు రైతులకు తదితరులు పాల్గొన్నారు.

# భూవివాదాల్లో పోలీసు జోక్యం పరిమితం

**- కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలి - జిల్లా ఎస్పీ:**

**- న్యాయం, పారదర్శకత లక్ష్యంగా ప్రజావాణి నిర్వహణ**

**- సోమవారం ప్రజావాణిలో 12 ఫిర్యాదుల స్వీకరణ**




**వనపర్తి** సోమవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి 12 మంది పిర్యాదుదారులు వివిధ సమస్యలపై నేరుగా జిల్లా ఎస్పీ సునిత రెడ్డి కి ఫిర్యాదులు అందించారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి ఫిర్యాదును చట్టబద్ధంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యంగా భూ సంబంధిత వివాదాలు సివిల్ స్వభావం కలిగినవిగా ఉండడంతో, వాటిని కోర్టుల ద్వారా పరిష్కరించుకోవడం ఉత్తమమని సూచించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజలు తమ సమస్యలను చట్టబద్ధ మార్గాల్లో పరిష్కరించుకోవడం చాలా ముఖ్యం భూవివాదాలు వంటి అంశాలు పోలీసు పరిధికి మించినవి. అలాంటి సమస్యల కోసం కోర్టును ఆశ్రయించడం ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుంది. పోలీసుశాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటుంది. ఎవరైనా మోసపూరిత చర్యలకు గురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలి. ప్రజల భద్రత, న్యాయం మా ప్రధాన కర్తవ్యమని ప్రజల సమస్యల పరిష్కారంలో పారదర్శకత, వేగం, న్యాయం లక్ష్యంగా పోలీసుశాఖ ప్రజావాణి కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి

**- జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**



**కరీంనగర్** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 233 మంది అర్జీదారులు ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించగా మరికొన్నింటిని అధికారులకు బదిలీ చేశారు. త్వరితగతిన దరఖాస్తులు పరిష్కరించాలని, పెండింగ్ లో ఉంచవద్దని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు పాల్గొన్నారు.

# అకీరా ఎంట్రీపై నిహారిక క్లారిటీ..

## - మై స్మాల్ బిగ్ బేబీ అంటూ కామెంట్



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కుమారుడు అకీరా నందన్ హీరోగా ఎంట్రీ ఇవ్వాలని అభిమానులు చాలా కాలంగా ఎదురుచూస్తున్నారు. 'ఓజీ' సినిమాలో చిన్న పవన్ పాత్రను అకీరా చేస్తే బాగుండేదనే అభిప్రాయం కూడా వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో మెగా డాటర్ నిహారిక కొణిదెల తాజా ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.అకీరా గురించి మాట్లాడుతూ నిహారిక ప్రేమగా "మై స్మాల్ బిగ్ బేబీ" అంటూ అభివర్ణించారు. "అకీరా హార్ట్ ఆఫ్ గోల్డ్. బాబాయ్ పవన్ కళ్యాణ్‌లాగే ఎక్కువ మాట్లాడడు. కానీ ప్రేమ మాత్రం చాలా ఎక్కువ. హీరో అవుతాడా లేదా అనే విషయం నాతో డైరెక్ట్‌గా చెప్పలేదు. మీడియా ఎక్స్‌పోజర్ వల్లే ఈ విషయంపై ఎక్కువ ప్రచారం జరుగుతోంది" అని తెలిపారు.ఇటీవల 'ఉస్తాద్ భగత్ సింగ్' థియేటర్ల వద్ద అకీరాను "ఒమేగా స్టార్"గా పేర్కొంటూ ప్లకార్డులు కనిపించడం పై కూడా నిహారిక స్పందించారు. సెలబ్రిటీ పిల్లల ప్రైవసీకి భంగం కలిగించే విధంగా వ్యవహరించడం సరైంది కాదని ఆమె స్పష్టం చేశారు. మా టైంలో సోషల్ మీడియా అంతగా లేదు. అందుకే మా బాల్యం బాల్యంగానే గడిచింది. ఇప్పుడు పిల్లల ప్రైవసీని గౌరవించాలి. అది అభిమానంగా కాదు, అబ్యూస్‌గా మారుతోంది అంటూ గట్టిగా హెచ్చరించారు. ఇక తన వ్యక్తిగత జీవితంపై కూడా నిహారిక ఓపెన్‌గా మాట్లాడారు. తన వివాహ బంధం విరగడానికి ఒక్క కారణం ఉండదని, అనేక అంశాలు కలిసి ప్రభావం చూపుతాయని చెప్పారు.రిలేషన్‌షిప్ నుంచి బయటకు రావాలని నిర్ణయించినప్పుడు ముందుగా నాన్న నాగబాబుగారితో మాట్లాడాను. నేను సంతోషంగా లేనని ఆయన అర్థం చేసుకున్నారు. జీవితంలో హ్యాపీగా లేకపోతే బలవంతంగా కొనసాగించాల్సిన అవసరం లేదని ఆయనే చెప్పారు అని వివరించారు.కాగా, 2020లో చైతన్య జొన్నలగడ్డను వివాహం చేసుకున్న నిహారిక, 2023లో పరస్పర అంగీకారంతో విడిపోయిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా రెండో పెళ్లిపై స్పందిస్తూ, నేను ఇప్పుడే పెళ్లి చేసుకునే ఆలోచనలో లేను. కానీ పెళ్లి మాత్రం చేసుకుంటాను. విధి రాతను నమ్ముతాను. సరైన వ్యక్తి నా జీవితంలోకి రావాల్సి ఉంటే తప్పకుండా వస్తాడు అని చెప్పారు.సినిమాల విషయానికి వస్తే, నటనకు బ్రేక్ ఇచ్చిన నిహారిక ప్రస్తుతం నిర్మాతగా సత్తా చాటుతున్నారు. పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై వరుస ప్రాజెక్టులు నిర్మిస్తున్నారు. తాజాగా సంగీత్ శోభన్ హీరోగా 'రాకాస' అనే సినిమాను నిర్మించగా, ఈ చిత్రం ఏప్రిల్ 3న ప్రేక్షకుల ముందుకు రానుంది.

## ముంబై స్లమ్స్‌లో విజయ్ దేవరకొండ

# 'రౌడీ జనార్ధన'..!




టాలీవుడ్ యాక్టర్ విజయ్ దేవరకొండ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి రాహుల్ సంకీర్త్యన్‌తో చేస్తున్న పీరియడ్ యాక్షన్ డ్రామా. విజయ్ మరోవైపు దిల్ రాజు నిర్మాణంలో రవికిరణ్ కోలా దర్శకత్వంలో ఓ రూరల్ మాస్ డ్రామాకు కమిటవగా.. ఈ చిత్రానికి రౌడీ జనార్ధన అనే టైటిల్ కూడా ఖరారు చేశారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో గ్రాండ్ స్కేల్‌లో ఉండబోయే యాక్షన్ సీక్వెన్స్‌ను విజయ్ టీం డిజైన్ చేస్తుందట. ముంబై స్లమ్స్ ఏరియాలో రాబోయే హై ఆక్టేన్ ఫైట్ సీక్వెన్స్ సినిమాకే హైలెట్‌గా నిలువబోతుందట. ఇంటెన్స్, రియలిస్టిక్ యాక్షన్ ఎక్స్‌పీరియన్స్ అందించేలా ఈ ఎపిసోడ్ ఉండనుందిని ఇన్‌సైడ్ టాక్. ఇప్పటికే విజయ్ దేవరకొండ ట్రాన్స్‌ఫార్మేషన్ సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేస్తుంది. రాయలసీమ బ్యాక్‌డ్రాప్‌లో రియల్ మాస్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ చిత్రంలో విజయ్ పాత్ర పేరు జనార్ధన్ కాగా, ఆయన నాన్న పేరు కూడా జనార్ధనేనని ఇన్‌సైడ్ టాక్. విజయ్ దేవరకొండకు 'రౌడీ' అనే ట్యాగ్ ఎప్పటి నుంచో ఉంది. ఇప్పుడు రౌడీ టైటిల్‌తో సినిమా వస్తుండడంతో ఫ్యాన్స్ అంతా ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఈ సినిమాతో విజయ్ తన విశ్వరూపం చూపించనున్నాడని కామెంట్ చేస్తున్నారు.

## నా పేరుతో డబ్బులు వసూలు చేస్తే

# నమ్మొద్దు..



ప్రఖ్యాత ఫోక్ సింగర్ మంగ్లీ పేరుతో మైక్రో ఫైనాన్స్ వ్యాపారం జరుగుతోందని వస్తున్న వార్తలపై ఆమె ఘాటుగా స్పందించారు. తనకు అలాంటి ఎలాంటి వ్యాపారాలతో సంబంధం లేదని స్పష్టం చేస్తూ, సోషల్ మీడియా వేదికగా ఓ అధికారిక ప్రకటన విడుదల చేశారు. ఇటీవల కొందరు వ్యక్తులు మంగ్లీ పేరును ఉపయోగిస్తూ మైక్రో ఫైనాన్స్ పేరిట డబ్బులు వసూలు చేస్తున్నారనే వార్తలు వెలుగులోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో ఆమె స్పందిస్తూ, "నా పేరుతో డబ్బులు సేకరిస్తున్నారని వస్తున్న వార్తలు పూర్తిగా అసత్యం. నాకు ఆ వ్యక్తులతో గానీ, వారి ఫైనాన్స్ వ్యాపారాలతో గానీ ఎలాంటి సంబంధం లేదు" అని తెలిపారు.మంగ్లీ తన ప్రకటనలో , తనను మరియు తన కుటుంబ సభ్యులను చాలా మంది ప్రొఫెషనల్ ఈవెంట్స్ కోసం సంప్రదిస్తుంటారని చెప్పారు. అయితే, ఆ ఈవెంట్స్‌కు సంబంధించిన ఆహ్వానాల వరకే తమకి పరిచయం ఉంటుందని, వారి వ్యక్తిగత వ్యాపారాల గురించి తాము ఎలాంటి బాధ్యత వహించబోమని స్పష్టం చేశారు. అలాగే, తన పేరును ఉపయోగించి మోసాలకు పాల్పడటం అన్యాయమని, ఇది తన వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న కరెన్సీ వీడియోలు, ఫైనాన్స్ వ్యవహారాలకు తమ కుటుంబానికి ఎలాంటి సంబంధం లేదని ఆమె మరోసారి క్లియర్ చేశారు.నా ప్రొఫెషనల్ ఈవెంట్స్ తప్ప నాకు ఎలాంటి వ్యాపారాలు లేవు. ఎవ్వరైనా నా పేరు చెప్పి డబ్బులు అడిగితే దయచేసి నమ్మకండి. అలాంటి మోసాలకు గురైన వారికి న్యాయం చేయాలని పోలీస్ శాఖను కోరుతున్నాను అని మంగ్లీ విజ్ఞప్తి చేశారు. ఈ ప్రకటనతో, మంగ్లీ పేరును వాడుకొని జరుగుతున్న మోసాలపై ప్రజల్లో అవగాహన పెరిగే అవకాశం ఉంది. ఇకపై ఇలాంటి ఘటనలపై జాగ్రత్తగా ఉండాలని ఆమె అభిమానులకు సూచించారు.ఇక ఇదిలా ఉంటే ఇటీవల మంగ్లీ పాన్-ఇండియా చిత్రం ఖః: ది డెవిల్ సినిమా కోసం ఒక పాట పాడింది. 'సర్కే చునర్ తేరి సర్కే' పాటలో డబుల్ మీనింగ్ లిరిక్స్ ఉన్నాయనే ఆరోపణలతో సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి.ఈ క్రమంలో మంగ్లీ సోషల్ మీడియాలో స్పందిస్తూ... 'ప్రజల భావోద్వేగాలను గౌరవిస్తూ ఈ పాటను తొలగించాం. అనుకోకుండా జరిగిన పొరపాటుకు హృదయపూర్వక క్షమాపణలు' అని తెలిపారు.

## తరుణ్ భాస్కర్ 'గాయపడ్డ సింహం'

# థియేటర్లలోకి వచ్చే టైం ఫిక్స్..!




టాలీవుడ్ యాక్టర్ కమ్ డైరెక్టర్ తరుణ్ భాస్కర్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం 'గాయపడ్డ సింహం కశ్యప్ శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో ఫరియా అబ్దుల్లా, మానసా చౌదరి హీరోయిన్లుగా నటిస్తున్నారు. డైరెక్టర్ పవన్ సాధినేని సమర్పకుడిగా వ్యవహరిస్తున్నాడు. రీసెంట్‌గా ఈ సినిమాకు సంబంధించి టీజర్, ట్రైలర్ కలయికతో 'ట్రైజర్'ను తాజాగా విడుదల చేయగా.. మంచి స్పందన వస్తోంది. ట్రైజర్ సైటైరికల్ కామెడీ బ్యాక్ డ్రాప్‌లో యాక్షన్ ఎలిమెంట్స్ తో కలయికతో ఫన్‌గా సాగుతూ మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచుతోంది. అమెరికా వెళ్లాలని కలలు కనే ఓ యువకుడి జీవితంలో చోటుచేసుకునే సంఘటనల చుట్టూ సినిమా తిరుగుతుందని ట్రైజర్‌తో హింట్ ఇచ్చాడు. ఆ యువకుడు వీసా రిజెక్ట్ కావడంతో అతడు ఎదుర్కొనే నిరాశ, ఫ్రస్ట్రేషన్, ఆ తర్వాత తీసుకునే నిర్ణయాలు కథకు ప్రధానాంశాలుగా ఉంటాయని ట్రైజర్ హింట్ ఇచ్చేస్తుంది. మధ్య మధ్యలో వచ్చే యాక్షన్ ఎపిసోడ్‌లు, కేజీఎఫ్ స్పూఫ్ సన్నివేశాలు, అమెరికా వెళ్లకపోయినా హీరో ఇచ్చే బిల్డప్ డైలాగులు వినోదాన్ని పంచుతున్నాయి. ప్రత్యేకంగా ట్రైజర్‌లో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను సూచించే విధంగా చూపించిన సన్నివేశాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. అమెరికా వీసా నిబంధనల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న యువత ఆవేదనను ప్రతిబింబించే ప్రయత్నం చేసినట్లు అనిపిస్తోంది. మూవీ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న విడుద తేదీపై మేకర్స్ క్లారిటీ ఇచ్చేశారు. ఈ మూవీ మే 1న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. రాంచరణ్ నటిస్తోన్న పెద్ది రిలీజైన మరుసటి రోజే అన్నమాట. దిల్ రాజు ఈ చిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో పంపిణీ చేస్తున్నారు. ఈ మూవీలో విష్ణు ఓయ్, హర్షవర్ధన్, శుభలేఖ సుధాకర్ ఇతర నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సప్తస్వ మీడియా వర్క్స్,రూపం స్టోరీస్, జీస్టూడియోస్ బ్యానర్లపై కళ్యాణ్ చక్రవర్తి మంథిన, భాను కిరణ ప్రతాప, విజయ్ కృష్ణ లింగమనేని, ఉమేశ్ బన్సాల్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

# బైకర్‌తో బ్లాక్‌బస్టర్ కొట్టబోతున్నా



'మొన్న 'నారీ నారీ నడుమ మురారి' సినిమా విషయంలో చెప్పి మరీ హిట్ కొట్టాను. ఈసారి 'బైకర్'తో బ్లాక్‌బస్టర్ కొట్టబోతున్నా' అని నమ్మకంగా చెప్పారు హీరో శర్వానంద్. ఆయన హీరోగా నటించిన భారీ రేసింగ్ డ్రామా 'బైకర్'. అభిలాష్‌రెడ్డి దర్శకుడు. డా.రాజశేఖర్ కీలక పాత్ర పోషించారు. యూవీ క్రియేషన్స్ పతాకంపై వంశీ, ప్రమోద్ నిర్మించిన ఈ చిత్రం ఏప్రిల్ 3న విడుదల కానుంది. జూ×ు, 4ణశ,ూజశ ఫార్మాట్లలో ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లో ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ని లాంచ్ చేశారు. ట్రైలర్‌లో రేసర్‌గా శర్వానంద్ ఫిజికల్ ట్రాన్స్‌ఫర్మేషన్ మెస్మరైజ్ చేసింది. ఇందులో శర్వానంద్‌కు తండ్రిగా, గురువుగా రాజశేఖర్ నటించినట్టు ట్రైలర్ చూస్తే అర్థమవుతున్నది. వారిద్దరి మధ్య భావోద్వేగాలు కథకు ప్రధానబలమని తెలుస్తోంది. మాళవిక నాయర్, అనురాగ్ కులకర్ణి కీలక పాత్రలు పోషించారు. సీనియర్ హీరో రాజశేఖర్‌తో కలిసి నటించడం ఓ గొప్ప అనుభవమని, దర్శకుడు అభిలాష్ సినిమాను అద్భుతంగా తీశాడని శర్వా అన్నారు. ఈ పాత్ర తనకు బాగా నచ్చిందని డా.రాజశేఖర్ చెప్పారు. శర్వాతో కలిసి నటించడం పట్ల ఆయన ఆనందం వెలిబుచ్చారు. ఈ సినిమాలోని ప్రతి రేస్ సీన్ వెనుక ఒక మంచి ఎమోషన్ ఉంటుందని దర్శకుడు అభిలాష్ తెలిపారు. ఇంకా దిల్‌రాజ, బన్నీవాసు, మాళవిక నాయర్, సంగీత దర్శకుడు జిబ్రాన్, డీవోపీ జె.యువరాజ్ కూడా మాట్లాడారు.

## ఒంటరిగా కూర్చుని

# ఏడ్చేదాన్ని



కెరీర్ ప్రారంభంలో కథానాయిక శ్రీలీలను ట్రోలింగ్స్ చాలా ఇబ్బంది పెట్టాయట. ఈ కారణంగా ఓ దశలో ఆమె కన్నీటి పర్యంతం అయ్యిందట. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఈ విషయాలను వెల్లడించింది శ్రీలీల. 'నేను చాలా సెన్సిటీవ్. అందుకే కెరీర్ తొలినాళ్లలో నాపై వచ్చిన ట్రోల్స్ చూసి తట్టుకోలేకపోయాను.

ఒంటరిగా కూర్చొని ఏడ్చేదాన్ని. ఓ దశలో అవి శృతిమించడంతో నా మనసంతా నిరాశ అలముకుంది.సినిమాలు నా ఒంటికి పడవని నిర్ణయానికి వచ్చేసి, ఆ విషయాన్ని అమ్మకు చెప్పాను. కాలేజ్‌కెళ్లి చదువుకుంటానన్నాను. అప్పుడు అమ్మ చెప్పిన మాటలు నాలో మార్పుని తెచ్చాయి. 'నీ గురించి వాళ్లు అంత సమయాన్ని వృథా చేసుకుంటున్నారంటే నువ్వు ఎదిగావని అర్థం. ఎంతో పుణ్యం చేసుకుంటే తప్ప హీరోయిన్ కాలేరు. ఈ ఫేమ్ తేలిగ్గా రాదు.. అర్థం చేసుకో..' అని అమ్మ నచ్చజెప్పింది. అప్పట్నుంచి ట్రోల్స్‌ని చదవడం, చూడటం మానేశా. నెగిటివ్ కామెంట్స్‌ని ఎలా డీల్ చేయాలో నేర్చుకున్నా' అంటూ తనలో వచ్చిన మార్పు గురించి గర్వంగా చెప్పుకున్నది శ్రీలీల.

PUBLISHED BY G.KALPANA AND PRINTED AT YAGNA PRINTERS AND PUBLICATIONS, H.NO 18-105/4, OPP HANUMANPET, MALKAJGIRI(M)MEDCHAL- 500047, MEDCHAL MALKAJGIRI DISTRICT,TELANGANA PUBLISHED FROM H.NO02-66/254,MALLAREDDY NAGAR PHASE 1, GAJULARAMARAM, QUTHBULLAPUR, MEDCHAL-500055, DISTRICT MALKAJGIRI ,TELANGANA, EDITOR : G.DAYAKAR REDDY , RNI :TELTEL/2022/83927, PHONE NUMBER 9908293393,040- 45046154